జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# తిట్టిపోసిన వారికే తథాస్తు!

- టీడీపీలో చేరికల అసంతృప్తి
- నేడు టీడీపీలో ఆళ్ల నాని చేరికకు ముహూర్తం
- వ్యతిరేకిస్తున్న జిల్లా పార్టీ తమ్ముళ్లు
- అసలు ఇప్పుడు వైసీపీ వారు ఎందుకంటూ ప్రశ్న
- ఉన్నవారికి న్యాయం చేయండి చాలంటూ చురకలు
- ఎమ్మెల్యే బడేటి చంటిని నిలదీసిన తమ్ముళ్లు
- మా మనోభావాలతో పనిలేదా అని కన్నెర్ర
- ఎవరినడిగి నానిని చేర్చుకుంటున్నారన్న ఆగ్రహం
- కార్యకర్తల ప్రశ్నలతో ఎమ్మెల్యే ఉక్కిరిబిక్కిరి
- నాయకత్వం దృష్టికి తీసుకువెళతానన్న ఎమ్మెల్యే చంటి
- వైసీపీ నేతల చేరికను వ్యతిరేకి స్తున్న టీడీపీ క్యాడర్
- ఎన్నికల ముందు వారంతా వైసీపీలోకే వెళతారన్న వాదన
- స్థానిక నేతల అభిప్రాయం అవసరం లేదా అని ప్రశ్నల వర్షం
- విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి, అవినాష్‌రెడ్డి, సజ్జల, అప్పిరెడ్డి రోజా, కొడాలి, వంశీ, గుడివాడ, అంబటి, నందిగం సురేష్, దేవినేని అవినాష్‌ను కూడా చేర్చుకుంటారా అని తమ్ముళ్ల వ్యంగ్యాస్త్రాలు
- రాష్ట్రం అంతటా ఇదే నిరసన స్వరాలు



(మార్తి సుబ్రహ్మణ్యం)

గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ధులపై పోటీ చేసి ఓడిపోయిన వైసీపీ నేతలు తమ పార్టీలో చేరడాన్ని తెలుగుదేశం శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జగన్ జమానాలో తమపై అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి ఆర్థికంగా-మానసికంగా నష్టపరిచిన వైసీపీ నేతలను ఏవిధంగా పార్టీలో చేర్చుకుంటారని నిలదీస్తున్నారు. అసలు వారిని పార్టీలో చేర్చుకునే ముందు స్థానిక పార్టీ నేతల మనోభావాలు గౌరవించరా? ఇలాగైతే ఇక మేమంతా పార్టీ కోసం నష్టపోయి పనిచేయడమెందుకు? మీరు మాకు విలువ ఇవ్వకపోతే.. మేం మీకు ఎందుకు విలువ ఇవ్వాలంటూ తెలుగుతమ్ముళ్లు అగ్గిరాముళ్లవు తున్నారు.

కార్యకర్తలే మాకు ప్రధానం అని ఎన్నికల ముందు చెప్పిన అధినేత చంద్రబాబునాయుడు మాటలు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమయ్యాయని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరడాన్ని, జిల్లా పార్టీ నేతలు ఏకతాటిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నేతల అభిప్రాయాలను పట్టించుకోకుండా, నాయకత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయమే దానికి కారణంగా కనిపిస్తోంది.

ఏలూరు నేత, మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని నేడు టీడీపీలో చేరనున్న నేపథ్యంలో , టీడీపీ శ్రేణులు ఆయన రాకను బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. ఆయన రాక వల్ల పార్టీకి వచ్చే అదనపు లాభం ఏమిటి? ఆయనకు అంత బలం ఉంటే ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయారు? వచ్చే ఎన్నికల్లో పెరిగే నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకే నాని వస్తున్నారు తప్ప, టీడీపీపై ప్రేమతో కాదు. ఐదేళ్ల వైసీపీ హయాంలో మేం ఎంత బాధ పడ్డామో నాయకత్వానికి ఏం తెలుస్తుంది? మమ్మల్ని వేధించిన నానిని పార్టీలోకి తీసుకువచ్చి, నాయకుడిగా మాపై రుద్దితే మేం ఎందుకు ఆమోదిస్తామంటూ.. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిపై, కార్యకర్తలు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసిన వైనం పరిశీలిస్తే, స్థానిక పార్టీ శ్రేణుల మనోభావాలతో పనిలేకుండా నాయకత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై.. శ్రేణుల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతుందో ఆళ్ల నాని చేరిక స్పష్టం చేసింది.

అయితే ఈ విషయంలో ఎమ్మెల్యే చంటి సైతం నిస్సహాయంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. నాయకత్వ నిర్ణయాన్ని సమర్థిస్తానని ఏదో మొహమాటంగా, తప్పక చెప్పినట్లు ఆయన మాటలు స్పష్టం చేస్తున్నాయి. నాయకత్వ నిర్ణయాన్ని ఆమోదిస్తాం. కానీ ఇక్కడ కార్యకర్తలు నాని చేరికపై పూర్తి వ్యతిరేకతతో ఉన్నారంటూ.. పరోక్షంగా నాని చేరిక తనకూ ఇష్టం లేదని చెప్పకనే చెప్పినట్లు స్పష్టమవుతోంది. అయితే పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ నేతలంతా ఆళ్ల నాని రాకను వ్యతిరేకిస్తుండటం విశేషం. నాయకత్వం మాత్రం జిల్లా నేతలెవరితో సంప్రదించకుండానే ఆళ్ల నానిని పార్టీలోకి తీసుకోవడంపై అసంతృప్తి భగ్గుమంటోంది.

కాగా ఈ పరిస్థితి ఒక్క ఏలూరులోనే కాదు. రాష్ట్రం మొత్తం ఇదే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నిజంగా వైసీపీ నేతలకు ప్రజల్లో బలం ఉంటే ఎన్నికల్లో ఎందుకు గెలవలేదు? వాళ్లు మా పార్టీలోకి వచ్చి పనులు, పైరవీలతో సంపాదించుకునేందుకే వస్తున్నారు. ఎన్నికల ముందు మళ్లీ వెనక్కి వెళ్లిపోతారు. ఈ విషయాన్ని మేం ఎవరికి చెప్పాలి? మాకు అపాయింట్‌మెంట్లు ఇచ్చే దెవరు? ఎన్నికల ముందు కార్యకర్తలు నా కుటుంబసభ్యులతో సమానమని బాబుగారు చెప్పారు. మరి ఇప్పుడు వైసీపీ వాళ్లను చేర్చుకునేముందు కుటుంబసభ్యుల అభిప్రాయాలు తెలుసుకోరా? కుటుంబసభ్యులంటే ఎవరు? మేం ఐదేళ్లు ఎవరిపైనయితే యుద్ధం చేశామో వారినే తీసుకువచ్చి మాపై రుద్దితే ఎలా సహిస్తాం? అని కార్యకర్తలు, ద్వితీయస్థాయి నేతలు అసంతృప్తితో రగిలిపోతున్నారు.

మిగతా.. 2లో



# బాబుతో యనమల భేటీ

- లేఖపై వివరణ
- దురుద్దేశం లేదని స్పష్టీకరణ

అమరావతి: ఇటీవల కాకినాడ సెజ్‌లో భూములు కోల్పోయిన బీసీ సైతులు, మత్స్యకారుల భూములు వెనక్కి ఇచ్చేయాలంటూ.. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడుకు లేఖ రాసి సంచలనం సృష్టించిన మాజీమంత్రి, సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, సీఎం చంద్రబాబునాయుడుతో భేటీ కావడం ఆసక్తికరంగా మారింది. సచివాలయానికి వచ్చిన యనమల,

మిగతా.. 2లో



# పవన్ కళ్యాణ్‌కు కలెక్టర్ షాక్

- దర్యాప్తు జరుగుతోంది
- అది తేలేవరకు షిప్ సీజ్ చేయడం సాధ్యం కాదన్న కలెక్టర్

కాకినాడ: పోర్టులో స్టెల్లా నౌక వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. స్టెల్లా షిప్‌ను సీజ్ చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే షిప్ సీజ్ చేయడం కుదరదని కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ పరోక్షంగా తేల్చేశారు. అసలు రేషన్ బియ్యం ఎక్కడి నుంచి తీసుకొచ్చారు..? ఎక్కడ నిల్వ చేశారనే దానిపై దర్యాప్తు జరుగుతోందని అది తేలే వరకు సీజ్ చేయడం కుదరదని కలెక్టర్ వెల్లడించారు.





# పైప్డ్ గ్యాస్ రాజధానిగా అమరావతి

- గుజరాత్ గిఫ్ట్ సిటీ తరహాలో చేపడతాం
- ప్రతిపాదనలతో ముందుకొచ్చిన ఐఓసీ అధికారులు
- ప్రభుత్వాధికారులతో పీఎన్‌జీఆర్‌బీ ప్రతినిధుల భేటీ

అమరావతి: దేశంలోనే మొత్తం పైప్డ్ గ్యాస్ వినియోగించే రాజధాని నగరంగా అమరావతిని చేస్తామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు ప్రతిపాదనలతో ముందుకొచ్చారు. పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ)

మిగతా.. 2లో




# శీతాకాలపు అయనాంతం

- 8 గంటలు పగలు.. 16 గంటల పాటు రాత్రి!
- డిసెంబర్ నెలలో అరుదైన ఘటన

మహానాడు: డిసెంబర్ నెలలో అరుదైన ఘటన జరగబోతుంది. ఈ నెల 21న సుదీర్ఘమైన రాత్రి ఉండనుంది. దాదాపు 16 గంటల పాటు రాత్రి సమయం.. మిగిలిన 8 గంటల పాటు పగలు ఉండనుంది. సాధారణంగా ఇలా జరగడాన్ని అయనాంతం అని పిలుస్తారు. అయితే అయనాంతం ఏర్పడిన రోజున భూమి ఉత్తరార్ధగోళం సూర్యునికి ఎక్కువ దూరం వెలుతుంది. ఆ సమయంలో చంద్రకాంతి భూమిపై చాలా సమయం ఉంటుంది. ఇది శీతాకాలంలో ఏర్పడుతున్నందున దీనిని 'శీతాకాలపు అయనాంతం' అని అంటారు.



# కేంద్రం సాయంతో ఎయిమ్స్‌కు పునాది

- మౌలిక వసతులతో 2019లోనే సేవలు తెచ్చాం
- రూ.10కే అందరికీ నాణ్యమైన వైద్యం
- టెక్నాలజీ సాయంతో వైద్యరంగంలో విప్లవం
- ఎయిమ్స్‌కు మరో 10 ఎకరాల భూమి కేటాయిస్తాం
- ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

అమరావతి, మహానాడు:

మెడికల్ సైన్స్‌లో టెక్నాలజీని వినియోగించడం ద్వారా వైద్యరంగంలో అద్భుతాలు సాధించవచ్చని, టెక్నాలజీ ద్వారా రోగుల చెంతకే వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మెడికల్ సైన్స్ ఇప్పుడు మెడ్‌టెక్ సైన్స్ అయ్యిందన్నారు. డీప్‌టెక్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్య విద్యార్థులు పట్టు సాధించాలని, రోగులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఆస్పత్రులు రాకుండా వైద్య చికిత్స అందించేలా వైద్యరంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దాలని చెప్పారు. మంగళవారం మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి.. ఈ కార్యక్రమానికి హాజరుకావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్నాతకోత్సవానికి హాజరైన వైద్య విద్యార్థులు అందరికీ ముందుగా అభినందనలు తెలిపారు.

### రాష్ట్రపతి ముర్ము అందరికీ స్ఫూర్తి

ఒడిశాలోని ఒక మారుమూల గ్రామంలోని గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చారని, రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడం అందరికీ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉపాధ్యాయురాలిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె ప్రొఫెసర్‌గా, జూనియర్ అసిస్టెంట్‌గా, కౌన్సిలర్‌గా, చైర్‌పర్సన్‌గా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, గవర్నర్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారని.. దేశానికి ప్రథమ పౌరురాలు అయ్యారని..అంతే పట్టుదలగా కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని రాష్ట్రపతి నిరూపించారని ముఖ్యమంత్రి అన్నారు.

### ఎయిమ్స్‌కు సంపూర్ణ సహకారం

మంగళగిరి ఎయిమ్స్‌కు దేశంలో మరే ఎయిమ్స్‌కు లేనట్టుగా 183 ఎకరాల భూమి ఇచ్చామని, అదికూడా అత్యుత్తమ ప్రాంతాన్ని ఎంపిక చేసి కేటాయించామని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమిని ఇవ్వాల్సిందిగా ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు తనను కోరాయని, త్వరలోనే మరో 10 ఎకరాలు ఎయిమ్స్‌కు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. 2018లో తమ ప్రభుత్వ హయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960 బెడ్లతో రూ.1618 కోట్లతో దీనిని నిర్మించారని.. తొమ్మిదేళ్ళలో గుర్తింపు తెచ్చుకోవడం ఆనందదాయకమని చెప్పారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్లు, జాతీయ రహదారితో అనుసంధానించడం, విద్యుత్ సరఫరా, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని,

భవిష్యత్‌లో మరింతగా సహాయ సహకారాలు అందించేందకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో రోగులకు రూ.10కే వైద్య సేవలు అందించడాన్ని ఆయన అభినందించారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాంకింగ్‌లో దేశంలో ఎనిమిది స్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేది తన ఆకాంక్షని చెప్పారు.

మిగతా.. 2లో


03
గల్ఫ్ బాధితురాలికి మంత్రి సుభాష్ అండ


03
లెక్క తేలుద్దాం.. రండి!


04
ఎట్టకేలకూ ఆ రైతుకు పవన్ అపాయింట్‌మెంట్


06
టీడీపీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నందుకు నన్ను క్షమించండి!


07
హాస్టళ్లలోకి బయట ఆహారం రానివ్వొద్దు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 18, డిసెంబర్ 2024





## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం

విజయవాడ, మహానాడు: గుంటూరు జిల్లా మంగళగిరి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం 11.20 నిమిషాలకు ఢిల్లీ నుండి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కల్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ సిహెచ్. ద్వారక తిరుమలరావు, కమాండింగ్ ఆఫీసర్ 22 ఆంధ్రా బెటాలియన్ ఎన్ సీసీ లెఫ్టినెంట్ కన్నల్ జే. మహేష్, కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు, గన్నవరం శాసన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ కు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.





## బాబుతో యనమల భేటీ

(మొదటిపేజీ తరువాయి..)

సీఎం బాబుతో దాదాపు ముప్పావుగంట సేపు చర్చించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఈ సందర్భంగా యనమల, తాను రాసిన లేఖకు వివరణ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తనకు ఎలాంటి దురద్దేశం లేదని, సెజ్‌లో తక్కువ ధరకు భూములు అమ్మి నష్టపోయిన స్థానికుల మనోభావాలు, మీ దృష్టికి తీసుకువచ్చేందుకే లేఖ రాసినట్లు యనమల వివరణ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఒక బీసీ నాయకుడిగానే స్పందించాల్సి వచ్చిందని బాబు దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది.

పార్టీని ఇబ్బందిపెట్టే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని, తన చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని యనమల స్పష్టం చేసినట్లు సమాచారం. తన లేఖ తర్వాత మీడియా, సోషల్‌మీడియాలో వచ్చిన వివిధ కథనాల నేపథ్యంలో.. వాస్తవ పరిస్థితులు వివరించేందుకే వచ్చినట్లు యనమల చెప్పినట్లు తెలుస్తోంది. చంద్రబాబు నాయుడు సైతం యనమల వివరణతో సంతృప్తి చెందినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## పైప్డ్ గ్యాస్ రాజధానిగా అమరావతి

(మొదటిపేజీ తరువాయి..)

సభ్యులు ఎ. రమణ కుమార్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాము చేపడుతున్న గ్యాస్ పైపులైన్ల నిర్మాణం తదితర ప్రాజెక్టుల గురించి చర్చించారు.



అమరావతి రాజధాని నగరాన్ని దేశంలో మొట్టమొదటి పూర్తి పైప్డ్ గ్యాస్ నగరంగా చేయాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతిపాదించిన విషయాన్ని ప్రభుత్వం ముందుంచారు. గుజరాత్ గాంధీనగర్ జిల్లాలోని గుజరాత్ ఇంటర్నేషనల్ ఫిన్-టెక్ సిటీ (గిఫ్ట్) నగరంలో గ్యాస్ మొదలు విద్యుత్తు, టెలీకాం కేబుళ్ల వరకు అన్నీ కూడా అండర్ గ్రౌండ్ లో ఉంటాయని, అక్కడ ఆవాసాలకు, వ్యాపార సముదాయలకు, సంస్థలు అన్నిటికీ కూడా పూర్తి పైప్డ్ గ్యాస్ అందించబడుతోందని చెప్పారు.

అదే తరహాలో అమరావతి రాజధాని నగరంలో కూడా పూర్తిగా పైప్డ్ గ్యాస్ అందించి రాజధానిని దేశంలో మొట్టమొదటి పైప్డ్ గ్యాస్ రాజధానిగా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పీఎన్‌జీఆర్బీ ప్రతినిధులు తెలిపారు. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ సమ్మతి తెలియజేశారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని చెప్పారు.

### 80 లక్షల కనెక్షన్లు లక్ష్యం

రాష్ట్రంలో రాబోయే రోజుల్లో 80 లక్షల మందికి పైప్డ్ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. సీఎస్‌తో భేటీ అనంతరం పీఎన్‌జీఆర్బీ ప్రతినిధుల బృందం ఆర్టీజీఎస్‌ను సందర్శించి అక్కడ ఏపీ గ్యాస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమావేశమైంది. రాష్ట్రంలో చేపడుతున్న నేచురల్ గ్యాస్ పైపులైన్ల నిర్మాణ ప్రగతి, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనుల గురించి చర్చించారు.

రాబోయే రోజుల్లో రాష్ట్రంలో 80 లక్షల ఆవాసాలకు పైపుల ద్వారా గ్యాస్ సరఫరా అందించాలనేది లక్ష్యమని, ఆ దిశగా పీఎన్‌జీఆర్బీ అధికారులు సహకారం అందించాలని దినేష్ కుమార్ కోరారు. గ్యాస్ పైపులైన్ల నిర్మాణంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి తాము పూర్తిగా సహకరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ కుమార్ ఆశిష్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాలపు అయనాంతం

- 8 గంటలు పగలు.. 16 గంటల పాటు రాత్రి!
- డిసెంబర్ నెలలో అరుదైన ఘటన

మహానాడు: డిసెంబర్ నెలలో అరుదైన ఘటన జరగబోతుంది. ఈ నెల 21న సుదీర్ఘమైన రాత్రి ఉండనుంది. దాదాపు 16 గంటల పాటు రాత్రి సమయం.. మిగిలిన 8 గంటల పాటు పగలు ఉండనుంది. సాధారణంగా ఇలా జరగడాన్ని అయనాంతం అని పిలుస్తారు. అయితే అయనాంతం ఏర్పడిన రోజున భూమి ఉత్తరార్ధగోళం సూర్యునికి ఎక్కువ దూరం వెలుతుంది. ఆ సమయంలో చంద్రకాంతి భూమిపై చాలా సమయం ఉంటుంది.

## కేంద్రం సాయంతో ఎయిమ్స్‌కు పునాది

(మొదటిపేజీ తరువాయి..)

### కేంద్రం ఎంతో అండగా ఉంది

ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ సహా పలు కేంద్ర విద్యా సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నగరాన్ని వచ్చే మూడేళ్లలో దాదాపు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసి అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. ఎయిమ్స్ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరవడానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్‌తో కలిసి గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

## తిట్టిపోసిన వారికే తథాస్తు!

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీ నాయకత్వం తీరు చూస్తుంటే.. జగన్ జమా నాలో బాబు కుటుంబాన్ని ఇష్టారీతిన తట్టిపోసిన విజయ సాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, అవినాష్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గౌతంరెడ్డి, పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, కాకాణి, రోజా, కొడాలి నాని, వల్లభనేని వంశీ, జోగి రమేష్, గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు, పార్టీ ఆఫీసుపై దాడి చేయించిన దేవినేని అవినాష్, నందిగం సురేష్, అప్పిరెడ్డిని కూడా పార్టీలో చేర్చుకుని.. కండువా కప్పేలా ఉందంటూ పసుపు దళాలు సోషల్‌మీడియాలో వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. పార్టీలో పనిచేసిన వారిని గౌరవించకుండా, అవసరాల కోసం వచ్చే వారికి కండువాలు కప్పడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలతో టీడీపీ సోషల్‌మీడియా సైనికులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి ఎయిమ్స్ లో మంగళవారం జరిగిన మొదటి కాన్వొకేషన్‌లో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం ఎన్.చంద్రబాబు నాయుడు తదితరులు ఉన్నారు.






















జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, డిసెంబర్ 2024

డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 18, డిసెంబర్ 2024

# గల్ఫ్ బాధితురాలికి మంత్రి సుభాష్ అండ

- వీడియో సందేశం ద్వారా మంత్రికి విన్నవించిన బాధితురాలు
- క్షేమంగా ఇండియా రప్పించిన మంత్రి సుభాష్
- మంత్రి సుభాష్‌కు రుణపడి ఉంటామన్న బాధితకుటుంబం



**రామచంద్రపురం:** అయ్యా మంత్రి గారు.. ఏజెంట్లు చెప్పిన మాయ మాటలు నమ్మి మోసపోయాను.. చిన్న ఇంట్లో పని అని చెప్పి.. నాలుగు అంతస్తుల భవనంలో వెట్టి చాకిరీ చేయిస్తూ.. చిత్ర హింసలు పెడుతున్నారు.. కడుపునిండా తిండి కూడా పెట్టట్లేదు.. గుండెలో నొప్పి.. ముక్కు చెవుల ద్వారా రక్తం పడుతుంది.. ఎలాగైనా ఆదుకొని నా కుటుంబంతో చేర్చండి అంటూ..వీడియో మెసేజ్ పెట్టిన గంటా దీప్తి అనే మహిళకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొండంత అండగా నిలిచారు.

గల్ఫ్‌లో పని చేస్తున్న ఆ మహిళకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించి, ఇండియాకు రప్పించి తన కుటుంబ సభ్యులకు అప్పగించి తన మానవత్వం చాటుకున్నారు మంత్రి సుభాష్. ఈ సందర్భంగా గల్ఫ్ బాధితురాలు గంటా దీప్తి, తన భర్త త్రిమూర్తు, కుటుంబ సభ్యులతో మంగళవారం మంత్రి సుభాష్ ను రామచంద్రపురంలో మర్యాదపూర్వంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ దీప్తి కుటుంబ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండడం, భర్తకు హృదయ సంబంధిత రోగం, కన్నబిడ్డల అనారోగ్యం కారణంగా పొట్టకూటి కోసం గత అక్టోబర్ నెలలో బెహరాన్ దేశం వెళ్ళింది అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటి పల్లి మండలం అంతర్వేది కరా గ్రామానికి చెందిన గంటా దీప్తి కుటుంబ పోషణ నిమిత్తం కేతా శ్రీనివాస్ అనే ఏజెంట్ ద్వారా పని కోసం బెహరాన్ దేశం వెళ్ళింది. అ

క్కడ రాజబాబు, హసీనా అనే ఏజెంట్లు ద్వారా ఒక ఇంట్లో పని నిమిత్తం గత అక్టోబర్ 24న వెళ్లగా అక్కడ బారెడు వెట్టి చాకిరీ చేయిస్తూ, తిండి పెట్టకుండా చిత్ర హింసలకు గురి చేస్తున్నారని మంత్రి సుభాష్ కు సెల్ఫీ వీడియో ద్వారా తన గోడు వెల్ల బుచ్చుకున్నారు. దీప్తి వీడియో సందేశాన్ని చూసి చలించిన మంత్రి సుభాష్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, మరియు ఏపీ నాన్ రెసిడెన్షియల్ తెలుగు సొసైటీ, బెహరన్ లో ఉన్న శివకుమార్ వారి సహకారంతో సౌదీలోని ఇండియన్ ఎంబసీ అధికారులుతో మాట్లాడి గంటా దీప్తిను ఆ ఇంటి నుండి విడిపించి స్వగ్రామానికి క్షేమంగా తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఏజెంట్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఇటీవల కాలంలో ఏజెంట్ల చేతిలో మోసపోయి కత్తర్, బెహరాన్,దుబాయ్, సౌదీ దేశాలలో చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు పలు ప్రసారమాధ్యమాల్లో చూస్తున్నామన్నారు. గల్ఫ్ పేరుతో బాధితులను మోసం చేసిన ఏజెంట్ల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంటా దీప్తిను బహరాన్ పంపించిన ఏజెంట్ కేతా శ్రీనివాస్ పై సఖినేటిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని తెలిపారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించిన మంత్రులు నారా లోకేష్, వాసంశెట్టి సుభాష్ లకు గల్ఫ్ బాధితురాలు దీప్తి, భర్త త్రిమూర్తులు, కేశవపాడు మాజీ సర్పంచ్ మట్టపర్తి దుర్గాప్రసాద్, రాజేష్, ఆమె కుటుంబ సభ్యులు మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సుభాష్ తమ కుటుంబానికి చేసిన మేలు ఈ జన్మలో మర్చిపోలేమని తమ ఆనందాన్ని మీడియా ప్రతినిధులతో పంచుకున్నారు.

# లెక్క తేలుద్దాం.. రండి!

- డిప్యూటీ సీఎం భట్టి సవాల్‌కు హరీష్‌రావు సై
- ఆడిటర్లు, ఆర్థిక నిపుణులను పిలిచి ప్రత్యేకంగా సభ పెట్టండి
- ఏడాదిలో కాంగ్రెస్ చేసిన అప్పులు 55 వేల 277 కోట్లు
- మా పదేళ్ల హయాంలో చేసిన అప్పులు 4,17,496 కోట్లు మాత్రమే
- నిధులున్నా ఎందుకు అప్పు చేస్తున్నారు?
- అసెంబ్లీలో మాజీ మంత్రి, హరీష్‌రావు సవాల్
- ఆర్బిఐ కంటే గొప్పవాళ్ళు ఎవరు ఉంటారు ఆర్థిక విషయాల్లో?
- స్పీకర్ మాకు మాత్రమే నీతులు చెప్తారు కానీ అధికార పార్టీకి ఎందుకు చెప్పరు ?
- కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులపై చేస్తున్న తప్పుడు ప్రచారంపై అసెంబ్లీ వేదికగా లెక్కలతో సహా వాస్తవాలను వివరించిన మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, మహానాడు:** ఈరోజు ఆర్బిఐ లెక్కల ప్రకారం 55 వేల 277 కోట్లు FRBM అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో చేసిన అప్పు 1 లక్ష 27 వేల 208 కోట్లు. అంటే ఐదేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయబోయే అప్పు 6 లక్షల 36,400 కోట్లు. బీఆర్ఎస్ కాలంలో చేసిన మొత్తం అప్పు 4,17,496 కోట్లు మాత్రమే. ఐ చాలెంజ్ ఇన్ దిస్ హౌస్. ఒకరోజు స్పెషల్ డిబేట్ పెట్టండి. ఆడిటర్లను, ఫైనాన్స్ నిపుణులను పిలిచి డిబేట్ పెట్టండి ఐ విల్ ప్రూవ్. కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పులు బయటపడుతున్నాయని సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. నేను భట్టి సవాలు స్వీకరిస్తున్నాను. అప్పులపై తప్పుడు ప్రచారం చేస్తున్న భట్టి పై ప్రివిలేజ్ మోషన్ పెట్టి చర్చకు అవకాశం ఇవ్వండి.

నేను 21 సంవత్సరాలుగా ఈ సభలో ఉన్నాను. మంత్రిగా పనిచేశాను. ప్రతిపక్షంలో ఉన్నాను. కానీ స్పీకర్ ప్రశ్న చదివినప్పుడు మంత్రి సీట్లో లేకపోయిన సందర్భం ఇదొక్కటే. సభలో ప్రశ్నోత్తరాలు ఉన్నప్పుడు భట్టి విక్రమార్క సభలో లేకపోవడం దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బిఎం కింద తీసుకున్న అప్పులు 51277 కోట్లు అని చెప్పారు. ఈరోజు ఆర్బిఐ లెక్కల ప్రకారం 55 వేల 277 కోట్లు %ఫ్=దీవీ% అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో చేసిన అప్పు 'లక్ష 27 వేల 208 కోట్లు. అంటే ఐదేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయబోయే అప్పు 6 లక్షల 36,400 కోట్లు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఫైనాన్స్ వైట్ పేపర్ ఆధారంగా చాలాసార్లు స్పష్టంగా చెప్పడం జరిగింది.

గతంలో కాంగ్రెస్ పార్టీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పు శ్వేత పత్రంలో 6,71,757 కోట్లు అన్నారు. బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి సహా మంత్రులు 7 లక్షల కోట్లు అంటారు. ఈరోజు మీరు 7,11,911 కోట్ల అప్పు అంటారు. నోటికొచ్చిన అబద్ధాలు చెప్పారు. ఐ చాలెంజ్ ఇన్ దిస్ హౌస్. ఒకరోజు స్పెషల్ డిబేట్ పెట్టండి. ఆడిటర్లను, ఫైనాన్స్ నిపుణులను పిలిచి డిబేట్ పెట్టండి ఐ విల్ ప్రూవ్. బీఆర్ఎస్ కాలంలో చేసిన మొత్తం అప్పు 4,17,496 కోట్లు మాత్రమే.



గతంలో భట్టి విక్రమార్క ఎన్నికలు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉంది అని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గత ప్రభుత్వం చేసిన అప్పులు అని తప్పుడు ప్రచారం చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ లెక్కలు ఆర్బిఐ ప్రకటించిన లెక్కలు. ఆర్బిఐ కంటే గొప్పవాళ్ళు ఎవరు ఉంటారు ఆర్థిక విషయాల్లో?

రెండుసార్లు కరోనా రావడం దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవ్వడం వల్ల రాష్ట్రాలు 1.75 శాతం అదనంగా అప్పులు తీసుకొని క్యాపిటల్ ఎక్స్పెండిచర్ చేయాలని కేంద్రం చెప్పడం వల్ల చేసిన అప్పులే. స్పీకర్ మాకు మాత్రమే నీతులు చెప్తారు కానీ అధికార పార్టీకి ఎందుకు చెప్పరు ? డివియేట్ కాకుండా మా పరిధిలో మాత్రమే మేము మాట్లాడుతున్నాము. సభలో జరుగుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు.

డిప్యూటీ సీఎం రూల్స్ గురించి మాట్లాడారు.. అసెంబ్లీ రూల్ బుక్ పేజీ నెంబర్ 86లో బీఏసీ కమిటీలో ప్రవేశ పెట్టబోయే బిల్లులను సభలో ప్రవేశపెట్టాలి. బీఏసీలో పెట్టకుండా రెండు బిల్లులను సభలో పెట్టారు అని మాత్రమే మేము అన్నాం. కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పులు బయటపడుతున్నాయని సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో 1,27, 208 కోట్ల అప్పు చేసింది. 6 లక్షల 36 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న అయిదు ఏళ్లలో అప్పు చేయనుంది. భట్టి విక్రమార్క పై ప్రివిలేజ్ మోషన్ దేని మీద ఇచ్చామో స్పీకర్ క్లారిఫై చేయాలి. విక్రమార్క మధిరలో మాట్లాడిన దానిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామని సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. రాష్ట్ర అప్పులపై గత అసెంబ్లీ సమావేశాల్లో తప్పుడు లెక్కలు ఇచ్చి అసెంబ్లీని తప్పు దోవ పట్టించారని మేము ప్రివిలైజ్ మోషన్ ఇచ్చాం. వ్యవసాయ కూలీలకే కాదు, 6 గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. నేను భట్టి సవాలు స్వీకరిస్తున్నాను.అప్పులపై తప్పుడు ప్రచారం చేస్తున్న భట్టి పై ప్రివిలేజ్ మోషన్ పెట్టి చర్చకు అవకాశం ఇవ్వండి.



# పెండింగ్ ఫీజులు త్వరలో చెల్లిస్తాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్:** పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, టెక్నికల్ కళాశాలల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను దశలవారీగా, త్వరలో చెల్లిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రైవేట్ కళాశాలల యజమానులు, విద్యా శాఖ ఉన్నతాధికారులతో కలిసి డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు, అసలు కలిపి ఏడాదికి 66 వేల కోట్లు, రైతు రుణమాఫీ ద్వారా 21 వేల కోట్లు మొత్తం ఏడాది ఈ రెండు అంశాలకే 87 వేల కోట్ల నగదును చెల్లించామని వివరించారు. ఆర్థిక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం, అసెంబ్లీ సమావేశాల తదుపరి బకాయిలు దశలవారీగా చెల్లిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు మనుగడ సాగించాలంటే బకాయిల చెల్లింపు అని వార్యమని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు దశలవారీగా చోటు చేసుకున్న చెల్లించాలని నిర్ణయించినట్లు యజమానులకు తెలిపారు. సమావేశంలో ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తాన్య, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది లీక్‌ల ప్రభుత్వం

- ప్రశ్నపత్రాల లీక్‌తో విద్యార్థులకు నష్టం
- అందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత
- విద్యా శాఖ మంత్రి లోకేశ్ అసమర్థతే అందుకు కారణం
- వైయస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ప్రెసిడెంట్ రవిచంద్ర ధ్వజం

**తాడేపల్లి:** హాఫ్ ఇయర్లీ పరీక్షలు కూడా సమర్థవంతంగా నిర్వహించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని, పరీక్ష ప్రారంభమైన గంటలో గణిత ప్రశ్నాపత్రం ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైన ఘటన విద్యార్థుల భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయాన్ని తేటతెల్లం చేస్తోందని వైయస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర ఆక్షేపించారు.

సీల్డ్ కవర్‌లో రావాల్సిన ప్రశ్నాపత్రాలు లీకై యూ ట్యూబ్‌లో దర్శనమిచ్చాయంటే రాష్ట్రంలో విద్యా విధానం ఎంత లోపభూయిష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన రవిచంద్ర స్పష్టం చేశారు. సాధారణ పరీక్షలను కూడా పాఠశాల విద్యా శాఖ సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్న నేపథ్యంలో పబ్లిక్ పరీక్షల్లో ఇలాంటి లోపాలు తలెత్తితే విద్యార్థుల భవిష్యత్తుకు ఎవరు భరోసా ఇస్తారు?.

సంబంధిత శాఖను నిర్వహిస్తున్న మంత్రి లోకేశ్‌కి విద్యా శాఖ పట్ల అవగాహన, నియంత్రణ లేదనే విషయాన్ని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్.. సకల శాఖల మంత్రిగా మారి చివరికి తాను నిర్వహించే విద్యాశాఖనే సరిగ్గా నిర్వహించకుండా గాలి కొదిలేశారు. అలా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు కాబట్టే లీకేజీ ఘటనపై కాలయాపన చేయడానికి కమిటీలు వేశారు. నిజానికి చంద్రబాబు ప్రభుత్వం అంటేనే లీకేజీలకు పెట్టింది పేరు. ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలకు చంద్రబాబు ఆద్యుడు. గతంలో 1997లో కూడా ఇంటర్ ప్రశ్నాపత్రం లీకైంది. ఎంసెట్ పరీక్ష పత్రాలు కూడా ఆయన సీఎంగా ఉండగానే లీకయ్యాయి. ఇప్పుడు ఆయన కుమారుడు నారా లోకేశ్ తండ్రి వారసత్వాన్ని పుచ్చుకున్నట్టుగా సాధారణ హాఫ్ ఇయర్లీ పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేక చేతులెత్తేశారు.

నాడు వైస్ జగన్ పాలనలో నాడు-నేడు మనబడి కార్య




క్రమంతో ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దితే నేడు కూటమి పాలనలో పాఠశాల విద్య తీసికట్టుగా మారింది. మొన్న ప్రభుత్వం నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్‌లో వైఎస్ జగన్ పాలన ఫలితంగా రూపుదిద్దుకున్న పాఠశాలల అభివృద్ధిని కూటమి నాయకులంతా కళ్లారా చూశారు. కూటమి ప్రభుత్వంలో ఆరు నెలల పాలనలోనే విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. విద్యా దీవెన, వసతి దీవెన, తల్లికి వందనం పథకాలకు మంగళం పాడేశారు. టోఫెల్ విద్యాబోధన, ఇంగ్లిష్ మీడియం తీసేశారు.

ఇంకా ఉన్నత విద్యామండలికి ఛైర్మన్‌ను కూడా నియమించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలోని 17 యూనివర్సిటీల్లో వీసీ పోస్టులు ఖాళీగా ఉన్నా, సమీక్షల పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి విద్యా రంగంపై, విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే మొద్దునిద్ర వీడి లీకేజీ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లల పథకాలన్నీ అమలు చేయాలని రవిచంద్ర చెప్పారు.

# పేర్ని నానిపై చర్యలు తీసుకుంటాం


- మంత్రి కొల్లు



**మచిలీపట్నం:** మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబమంతా పరారీలో ఉందని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పేదల బియ్యం బొక్కేసి నాని నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. YCP అంటేనే దొంగల పార్టీ అని ఆయన ఎద్దేవా చేశారు. మరోవైపు కాకినాడ పోర్టులోని స్టెల్లా షిప్లో 1,320 టన్నుల PDS బియ్యం ఉన్నాయని కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. ఈ బియ్యాన్ని షిప్ నుంచి అన్లోడ్ చేయించి సీజ్ చేస్తామన్నారు.

# రాక్షస ఆనందం పొందుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- లగచర్ల గిరిజన రైతుల విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలి



**హైదరాబాద్,మహానాడు:** ఖైరతాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, లాగచర్ల గిరిజన రైతుల అక్రమ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, "లగచర్ల గిరిజన రైతులను అక్రమంగా జైలులో నిర్బంధించి, థర్డ్ డిగ్రీలు ప్రయోగించి రాక్షస ఆనందం పొందుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని అవమానించే చర్య" అని తీవ్రస్థాయిలో విమర్శించారు.

"రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టులను కూడా తప్పుదోవ పట్టిస్తూ గిరిజన రైతులకు అవసరమైన బెయిల్ రాకుండా అవరోధాలు సృష్టిస్తోంది. రైతులను జైళ్లలో ఉంచి అన్యాయంగా ఇబ్బందులు పడేలా చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నాం. అంతేకాక, ఈ అత్యంత కీలకమైన అంశంపై అసెంబ్లీలో చర్చకు కూడా అనుమతించకపోవడం దురభిమానం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని, వారి విడుదల కోసం తక్షణ చర్యలు చేపట్టాలని" డిమాండ్ చేశారు. "రైతన్నల హక్కులను రక్షించడం ప్రభుత్వ బాధ్యత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విలువలతో ప్రభుత్వాలు ముందుకు సాగాలి. లాగచర్ల ఘటనలో నిరంకుశ విధానాలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తుంది" అని స్పష్టం చేశారు.

"బీఆర్ఎస్ పార్టీ రైతన్నల పక్షాన ఎల్లప్పుడూ నిలబడి పోరాటం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని బహిరంగంగా ఎండగడుతూ, ప్రజల హక్కులను కాపాడేందుకు ఎప్పుడూ ముందుంటుంది" అని డాక్టర్ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఖైరతాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వినతిపత్ర సమర్పణ కార్యక్రమంలో దాసోజు శ్రవణ్, మన్నే కవిత, మన్నే గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, విప్లవ్ తదితర నేతలు పాల్గొన్నారు.

4
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, డిసెంబర్ 2024

## రాజధాని ప్రాంతానికి వక్ఫ్ బోర్డు కార్యాలయం తరలింపు?

**విజయవాడ:** ఇప్పటివరకు విజయవాడ కాళేశ్వరవు మార్కెట్టు సమీపంలో ఉన్న సారాయి మస్జీద్ కాంప్లెక్స్ ఉన్న ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు కార్యాలయం అక్కడినుంచి మంగళగిరి కి తరలించానున్నారు. ఈ కార్యాలయం పట్ల నూతన చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ సుముఖంగా లేరని తెలియవచ్చింది.

ఇప్పుడున్న కార్యాలయంలో ప్రాంగణంలో ఛాంబర్లు ఇరుకుగా ఉన్నాయని.,ఒక పద్దతి లేకుండా గదులను విభజించి వేశారని, ఇక్కడ అస్సలువద్దని అయన అభిప్రాయంగా వుంది కార్యాలయం సౌకర్యావంతంగా లేదని, ఇక్కడి నుంచి తక్షణమే తరలింపు ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు సూచనలు చేసినట్లు సమాచారం.

నగరం నడిభోద్దున ఉన్నాం. రైల్వే స్టేషన్, బస్టాండ్ లకు సమీపంలో ఉన్నాం అని కార్యాలయ సందర్సులకు, సిబ్బందికి




ఇదే అనువైనది కొందరు అధికారులు చెప్పి చూసిన చైర్మన్ అబ్దుల్ అజీజ్ మెత్తబడలేదబడలేదని తెలుస్తోంది. రాజధాని ప్రాంతంలోఉన్న మంగళగిరి ఏరియా లో విశాలామైన భవంతిని చుడండి అని నూతన చైర్మన్ అధికారులకు మౌఖిక ఆదేశాలిచ్చారని సిబ్బందే బయటకు చెబుతున్నారు.

## నుడా ద్వారా చరిత్రలో నిలిచిపోయేలా నెల్లూరుని అభివృద్ధి చేసుకుందాం

- ఇంచార్జ్ మంత్రి ఫరూక్
- పండుగ వాతావరణంలో నుడా చైర్మన్ గా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రమాణ స్వీకారం
- నర్తకి సెంటర్ నుంచి వేలాది మంది అభిమానుల నడుమ గంటల పాటు నుడా కార్యాలయం వరకు సాగిన ర్యాలీ..




**నెల్లూరు:** నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటీ ( నుడా ) ద్వారా చరిత్రలో నిలిచిపోయేలా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ యం డి ఫరూక్ సూచించారు. మంగళవారం నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటీ చైర్మన్గా కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

తొలుత నగరంలోని నర్తకి సెంటర్ నుండి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్ ఎల్ ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యుటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి తోడుగా అశేష అభిమానులు, వేలాది కార్యకర్తలు వెంట రాగా భారీ ర్యాలీ గా నుడా కార్యాలయంకు కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి చేరుకున్నారు.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి , సర్వేపల్లి, ఉదయగిరి, కావలి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకర్ల సురేష్, దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి హాజరయ్యారు. అతిధులకు ఘన స్వాగతం పలికిన నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్, నుడా విసి సూర్య తేజ అనంతరం నుడా చైర్మన్ గా కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గతంలో తాను మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామినయ్యానని, అదేవిధంగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల ద్వారా రాష్ట్రంలోని నగరాలు పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందరి సహకారంతో నెల్లూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని నుడా చైర్మన్ కు సూచించారు. కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి కష్టపడినందునే పదవి వరించిందన్నారు.

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి సాధనే లక్ష్యంగా నుడా పనిచేయాలన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు, 21 అర్బన్ అథారిటీలు ఉన్నాయ న్నారు. పట్టణ జనాభా 34 శాతం వృద్ధితో ఎప్పటికప్పుడు పెరుగుతుందన్నారు. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం టౌన్ ప్లానింగ్ అనుమతుల్లో ప్రజలకు అనుకూలమైన విధి విధానాలు రూపకల్పన చేస్తుందని, త్వరలోనే ఖరారు చేసి విడుదల చేస్తామన్నారు.

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నందమూరి బాలకృష్ణకు కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అంటే ఎంతో అభిమానం. సొంత అన్నదమ్ముల కంటే ఎక్కువగా కోటంరెడ్డిని బాలకృష్ణ అభిమానిస్తారని వెల్లడించారు. కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు జిల్లా బాలకృష్ణ అంటూ వ్యాఖ్యానించారు. మంత్రి నారాయణ సహకారంతో నెల్లూరుకి ఔటర్ రింగ్ రోడ్డు వచ్చేలా నుడా చైర్మన్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చెట్లను పెంచడం పై దృష్టి పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. అమరావతి అభివృద్ధికి పెడుతున్న వేల కోట్ల రూపాయలలో కొంత భాగాన్ని నెల్లూరు అభివృద్ధికి కూడా కేటాయించేలా చూడాలంటూ మంత్రి నారాయణని కోరారు.

నుడా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. ఐ లవ్ నెల్లూరు నినాదంతో పరిశుభ్రమైన, సుందరమైన నెల్లూరు ను తీర్చిదిద్దటానికి, అదేవిధంగా జిల్లా మంత్రుల సహాయ సహకారాలతో నుడా పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుత పదవి కార్యకర్తలు పెట్టిన బిక్ష మాత్రమేనని, ఇందుకు సహకరించిన కూటమి నాయకులకు తన కృతజ్ఞతలన్నారు. అదేవిధంగా పార్టీలకతీతంగా నెల్లూరు జిల్లాకు విశేష సేవలు అందించిన మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆనం వివేకానంద రెడ్డి, మంగమూరి శ్రీధర కృష్ణారెడ్డి, మాగుంట పార్వతమ్మ, అలాగే నాయకులు వెన్నెలకంటి రాఘవయ్య, ఉగ్గాల రాజేశ్వరమ్మ విగ్రహాలను నెల్లూరు నగరంలో ప్రతిష్టించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమం చివరలో అగ్రశ్రేణి నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నుడా చైర్మన్ కు ఫోను చేసి తమ శుభాకాంక్షలు అందచేశారు. సీనియర్ మంత్రుల సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పదంలో నడపాలని శ్రీనివాసులరెడ్డికి సూచించారు. అలాగే కార్యకర్తలకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ సంభాషణ అంతా మైకు ద్వారా ప్రజలందరికీ వినిపించడంతో ఒక్కసారిగా అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, మాజీ ఎం ఎల్ ఎ లు దివి శివరాం, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఇతర టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## పి.పి.పి.పద్ధతిలో గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో అత్యాధునిక వైద్య సేవలు

- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**గుడివాడ:** ఫౌండేషన్లు, ట్రస్టుల భాగస్వామ్యంతో పిపిపి పద్ధతిలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని, ప్రధానంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా గుండె సంబంధిత మరణాల శాతాన్ని తగ్గించేందుకు సాయశక్తుల కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్గా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు ఇతర కమిటీ సభ్యులు బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన గుడివాడ జోన్స్ దయానంద్,మజ్జి శ్రీనివాస్, చాగంటి పాటి దేవేంద్రుడు, మరిదు కరుణ లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు.

## ఆయనే బెల్ట్ తీశారు

- వైన్ షాపుల తాట తీశారు
- ఎక్సైజ్ అధికారులకూ వార్నింగ్ ఇచ్చారు
- ఎమ్మెల్యే కొలికపూడి చర్యకు జనం ఫిదా

**తిరువూరు:** అటు వైన్స్ షాపు. ఇటు బెల్ట్ షాప్. మద్యలో మందుబాబుల అలజడి. ఇంకేముందీ తిరువూరు ఎమ్మెల్యేకి కోపం వచ్చింది. అంతే తానే స్వయంగా బెల్ట్ తీశారు. ఈ షాపులు నడిపితే తాటతీస్తానని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా



తిరువూరులో ఈ ఘటన సంచలనం రేపింది. తిరువూరు నియోజక వర్గంలోని మద్యం బెల్ట్షాపులను 24 గంటల్లో తొలగించాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు.

తిరువూరు మండలంలో 43, నియోజకవర్గ పరిధిలోని సుమారు 130 పైగా బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు .. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే వైన్ షాపుల లైసెన్స్ లను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా, పాఠశాలలు, గృహాలు, బస్టాపుల సమీపాల్లోని 4 మద్యం షాపులను ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా మూయించారు. పట్టణంలో మద్యం వికయిస్తున్న బెల్ట్ షాపులను తనిఖీ చేసి, పోలీసులకు పట్టించారు. పట్టణంలోని నాలుగు మద్యం దుకాణాల్ని పట్టణ శివారుకు తరలించాలని సూచించారు.. ఇక ఎమ్మెల్యే చర్యలకు తిరువూరు ప్రజానీకం ఫిదా అయ్యారు.

## బాంబులేటి శ్రీనివాస్ రెడ్డిగా పేరు మార్చుకోవాలి

- ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద ,మాధవరం కృష్ణా రావు



**హైదరాబాద్:** పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పేరును బాంబులేటి శ్రీనివాస్ రెడ్డిగా పేరు మార్చుకోవాలి. కేటీఆర్ను ఫార్ములా ఈ రేస్ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేశారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో ఇరికించే ప్రయత్నం చేశారు. కేటీఆర్ బామ్మర్ది ఇంట్లో డ్రగ్స్ ఉన్నాయని ఇరికించే ప్రయత్నం చేశారు.

మహిళా మంత్రితో కేటీఆర్పై వ్యక్తిగత ఆరోపణలు చేయించారు. లగచర్లలో రైతులు తిరుగుబాటు చేస్తే కేటీఆర్ పేరు ఎఫ్.ఐ.ఆర్.లో చేర్చారు. కేటీఆర్ను ఎట్లా అరెస్టు చేయాలని క్యాబినెట్లో చర్చించారు. రాష్ట్ర ప్రజల గురించి క్యాబినెట్ లో చర్చ జరగలేదు. ఎలాంటి విచారణకు అయినా కేటీఆర్ సిద్ధంగా ఉన్నారు. బాంబుల శాఖ మంత్రి దాగుడు మూతలు ఎందుకు ఆడుతున్నారు? రేవంత్ రెడ్డి,మంత్రులు ఎన్ని కుట్రలు పన్నినా తిప్పికొడతాం. గవర్నర్ నుండి పర్మిషన్ వచ్చింది అని సంకలు గుద్దుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారో స్పష్టం చేయలేదు. అసెంబ్లీ సమావేశాల ఎజెండా ఖరారు చేయలేదు. కక్షపూరిత రాజకీయాలు కాంగ్రెస్ మానుకోవాలి.

## ఎట్టకేలకూ ఆ రైతుకు పవన్ అపాయింట్మెంట్

- హిందూపురం నుంచి ఎడ్లబండిపై వచ్చిన రైతు నవీన్
- మూడురోజుల నుంచి పవన్ అపాయింట్మెంట్ కోసం పడిగాపులు
- నవీన్ఎదురుచూపులపై 'మహానాడు' కథనం
- మీడియాలో రావడంతో అపాయింట్మెంట్ ఇచ్చిన పవన్
- పవన్తో భేటీ తర్వాత రైతు నవీన్ ఖుషీ
- రైతుల సమస్యలపై పవన్ స్పందించారని వెల్లడి
- దళారీ వ్యవస్థ నిర్మూలిస్తానన్న పవన్ హామీపై నవీన్ హ్యాపీ
- ' మహానాడు' ఎఫెక్ట్



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
17 Dec 2024 - Page 1

పవన్ కోసం మూడురోజుల నుంచి రైతు ఎదురుచూపు

- ఎడ్లబండిపై హిందూపురం నుంచి మంగళగిరికి 760 కిలోమీటర్ల ప్రయాణం
- దారి మధ్యలో అన్ని జిల్లాలో తిరిగి రైతు సమస్యలపై వాకబు
- వాటిని పవన్కు వివరించేందుకు

తాడేపల్లి వచ్చిన రైతు నవీన్

- మూడురోజుల నుంచి పవన్ కోసం ఎదురుచూపు

**విజయవాడ,మహానాడు:** అభిమానం ఏదైనా చేయిస్తుంది. తాను అభిమానించే వ్యక్తి కోసం ఎంతదూరమయినా వెళ్లేలా చేస్తుంది. మిగతా.. 2లో

**మంగళగిరి:** రైతుల సమస్యలను తెలుసుకునేందుకు హిందూపురం నుంచి వివిధ జిల్లాల ద్వారా మంగళగిరికి చేరుకున్న రైతు నవీన్కు ఎట్టకేలకూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దర్శన భాగ్యం అయింది. నవీన్ గత మూడు రోజుల నుంచి పవన్ కోసం ఎదురుచూస్తున్న వైనంపై 'మహానాడు'లో కథనం వెలువడిన విషయం తెలిసిందే.

దానితో స్పందించిన పవన్ కల్యాణ్.. తన కోసం ఎదురుచూస్తున్న రైతు నవీన్ను, పిలిపించుకుని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన తన యాత్రలో గుర్తించిన రైతుల సమస్యలను పవన్ దృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరించాలని కోరారు.

పవన్ను కలిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన రైతు నవీన్.. ఉప ముఖ్యమంత్రి పవన్కు రైతుల సమస్యలు వివరించా. వాటిని మీరు మాత్రమే పరిష్కరించగలరని చెప్పా. అందుకు ఆయన కూడా సానుకూలంగా స్పందించడం ఆనందంగా ఉంది. దళారీల వ్యవస్థ లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. నా మూడురోజుల ఎదురుచూపు ఫలించింది. రైతు సమస్యలపై సానుభూతి కనబరిచి, తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన పవన్కల్యాణ్కు కృతజ్ఞతలు' అని వ్యాఖ్యానించారు.

నవీన్ తన ప్రయాణంలో భాగంగా.. ఎడ్లబండిపై రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తూ, మార్గమధ్యంలో రైతులను కలుస్తూ, పంట పొలాలను పరిశీలిస్తూ 27 రోజుల్లో మొత్తం 760 కిలోమీటర్లు ప్రయాణించారు.

## తమిళనాడు ప్రజలకు టిటిడి శీఘ్రదర్శన టికెట్లను పునరుద్ధరించాలి

- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరిన తమిళనాడు టూరిజం మంత్రి రాజేంద్రన్

**నెల్లూరు:** తమిళనాడు టూరిజం కార్పొరేషన్కు ఎప్పటిలాగే తిరుమల తిరుపతి శీఘ్ర దర్శన టిక్కెట్లను కేటాయించాలని ఆ రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి రాజేంద్రన్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంత్రి ఆనంకు లేఖను అందజేశారు. మంగళవారం ఉదయం చెన్నై నుంచి నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తమిళనాడు పర్యాటక శాఖ మంత్రి రాజేంద్రన్కు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎన్ఎండి ఫరూక్ ఘనస్వాగతం పలికారు.

వేదపండితుల వేద ఆశీర్వాచనాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 1974వ సంవత్సరం నుంచి తమిళనాడు టూరిజం డెవలప్మెంటు కార్పొరేషన్కు టిటిడి దర్శన టిక్కెట్లను కేటాయిస్తుందని, దీంతో తమిళనాడులోని భక్తులు చాలామంది ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ శ్రీవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ప్రభుత్వం టీటీడీ కల్పించిన అవకాశాన్ని భక్తుల సేవ కోసం వినియోగిస్తున్నట్లు తమిళనాడు టూరిజం మంత్రి రాజేంద్రన్ మంత్రి ఆనంకు వివరించారు. అయితే ఇటీవల అన్ని



టూరిజం కార్పొరేషన్లకు ఈ శీఘ్ర దర్శన టికెట్ల కోటాను టీటీడీ బోర్డు రద్దు చేసిందని, దీనిని వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన మంత్రి ఆనంకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఆనం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఆర్డీవో అనూష తదితరులు ఉన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, డిసెంబర్ 2024

### హవ్వ.. బడిలో పాఠాలు వినాల్సిన పిల్లలు
## ఆసుపత్రి పడకలపైకి చేరుతున్నారు

- మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్: ప్రభుత్వ నిర్లక్ష్యం ఖమ్మం జిల్లా దానవాయి గూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్లో చదువుతున్న విద్యార్థినిని ప్రాణాల మీదికి తెచ్చింది. మార్చి నుంచి నవంబర్ వరకు లక్ష్మీ భవానీ కీర్తి అనే విద్యార్థిని 15 సార్లు ఎలుకలు కొరికితే అధికారులు ఏం చేసున్నట్లు? అనేక సార్లు ఆసుపత్రికి వచ్చినా ఎందుకు సరైన వైద్యం అందించలేదు? తీవ్ర అనారోగ్యం పాలై మంచం పడితే అధికారులు ఏం చేస్తున్నట్లు? ఇది అత్యంత అమానవీయ ఘటన. అనేకసార్లు రాబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల కాళ్లు చచ్చు పడిపోయాయిన దారుణమైన పరిస్థితి. గురుకులాల్లో ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే, గురు కుల బాటతో పేరుతో ఒక్కరోజు ప్రచారం చేసి చేతులు దులుపుకున్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు వినాల్సిన పిల్లలు, అనారోగ్యంతో ఆసుపత్రి పడకలపైకి చేరుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, తీవ్రంగా అనారోగ్యం పాలైన లక్ష్మీ భవానీ కీర్తిని నిమ్స్ ఆసుపత్రికి తరలించి అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎలుకలు కొరికిన ఇతర విద్యార్థుల ఆరోగ్యాలు సంరక్షించాలని, మంచి వైద్యం అందించాలని కోరుతున్నాం.

# ఆరు నెలల్లోనే 3 లక్షల పెన్షన్ల కోత

- పండుటాకులపై కూటమి ప్రభుత్వం కక్ష
- రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పెన్షన్ల తొలగింపునకు కుట్ర
- అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 3 లక్షల పెన్షన్ల కోత
- మానవత్వం లేకుండా రాక్షసంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం
- వైఎస్సార్సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి మొత్తం పెన్షన్లు : 66,34,742
- పెన్షన్‌ల కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం : రూ.92,547.66 కోట్లు
- పెన్షన్‌కు అర్హత వయస్సును 65 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు తగ్గించారు
- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వెల్లడి
- కూటమి ప్రభుత్వం ఏర్పడిన జూన్ నుంచి ప్రతి నెలా పెన్షన్లు తగ్గింపు
- ఈ 6 నెలల్లోనే ఏకంగా 3 లక్షలకు పైగా పెన్షన్లు తొలగించారు
- ఈ ఆరునెలల్లో కొత్తగా పెన్షన్ కోరుతూ 2 లక్షల దరఖాస్తులు
- లబ్ధిదారుల వెరిఫికేషన్ ముసుగులో పెన్షన్ల తొలగింపు
- వైఎస్ఆర్ సిపి నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ధ్వజం

తాడేపల్లి: రాష్ట్రంలో సామాజిక పెన్షన్లు పొందుతున్న పండుటాకులపై కూటమి ప్రభుత్వం కక్ష కట్టిందని వైయస్ఆర్ సిపి నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తాడే పల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో



ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పెన్షన్లను తొలగించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఏకంగా మూడు లక్షల పెన్షన్ లను తొలగించారని, భవిష్యత్తులో భారీగా పెన్షన్ల కోతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 66,34,742 పెన్షన్లు పంపిణీ చేస్తూ వచ్చింది. అందుకోసం ప్రభుత్వం ఏకంగా రూ. 92,547.66 కోట్లు

అధికారం చేపట్టాక, అట్టహాసంగా, నానా హంగామా చేస్తూ, ఆ రూ.4 వేలు పెన్షన్లు పంచారు. కూటమి ప్రభుత్వ కుట్ర, కుతంత్రాలు మొదలయ్యాయి. ఒక చేత్తో ఇస్తున్నట్లు నటిస్తూ.. మరో చేత్తో కోత పెట్టే ప్రయత్నాలు ప్రారంభించాడు. జూన్ నుంచి ప్రతి నెలా పెన్షన్లు తగ్గిస్తూ వచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 6 నెలల్లోనే ఏకంగా 3 లక్షలకు పైగా పెన్షన్లు కట్ చేశారు. ఎన్నికలు జరిగిన నాటికి వైయస్ఆర్ సిపి ప్రభుత్వ హయాంలో 66,34,742 పెన్షన్లు పంపిణీ చేయగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ డిసెంబరు నాటికి వాటి సంఖ్య 63,20,282 పెన్షన్లకు తగ్గించారు. అంటే ఆరు నెలల్లో ఏకంగా 3 లక్షలకు పైగా పెన్షన్లు తగ్గించారు.

చంద్రబాబు హామీలు నిజం అని నమ్మి కొత్తగా పెన్షన్‌ల కోసం దాదాపు 2 లక్షల దరఖాస్తు చేశారు. వాటిని మంజూరు చేయకుండా ఉన్న పెన్షన్లకే కోత పెట్టారు. ఆ కోత సరిపోదంటూ, కొత్తగా వెరిఫికేషన్ మొదలుపెట్టారు. పెన్షనర్ల వెరిఫికేషన్‌లో స్థానిక సచివాలయలకు కానీ, మండలానికి కానీ సంబంధం లేదు. బయటి మండలాల్లో పని చేసే మండల స్థాయి ఉద్యోగి ఒకరు, సచివాలయ ఉద్యోగి ఒకరు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేయాలని నిర్దేశించారు. ఇద్దరేసి ఉద్యోగులతో కూడిన, ఒక్కో బృందం 40 మంది లబ్ధిదార్లను వెరిఫికేషన్ చేస్తారు. గ్రామ జనాభా, పెన్షనర్ల సంఖ్యను బట్టి, ఆ బృందాలు ఏర్పాటు చేశారు. అందుకోసం ఎనిమిది పారామీటర్స్ నిర్దేశించారు. చివర్లో వారు పెన్షన్‌కు అర్హులా? కాదా? అన్న ఒక ఆప్షన్ పెట్టారు. అధికారి ఒక టిక్‌తో ఆ పెన్షనర్ భవిష్యత్‌ను మార్చేసే ప్రక్రియ మొదలైంది.

వైయస్సార్‌సీపీకి మద్దతు పలికారని.. వృద్ధులని కూడా చూడకుండా పెన్షన్లు తొలగించారు. కొందరి పేర్లున్నా వారికి పింఛన్లు ఇవ్వడంలేదు. మరికొందరి పింఛ న్లను సుదూరంలోని జిల్లాలకు పంచాయతీ సెక్రటరీ, వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్ నుంచి బదిలీచేశారు.

పెన్షనర్లను బెదిరించి తమవైపు తిప్పుకునేందుకు పచ్చనేతలు ఈ తరహా అక్రమాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. వారు మాట వినకపోతే తొలగించేందుకూ సిద్ధమె _నట్లు సమాచారం.

తామున్న సచివాలుయ పరిధి నుంచి ఇతర జిల్లాలకు బదిలీ చేస్తుండడంతో పింఛన్లు తెచ్చుకునేందుకు వీలుకాక కొందరు ఇబ్బందులు పడుతుండగా.. అసలు తమ పింఛన్ ఏ జిల్లాలో ఉందో తెలీక చాలామంది సతమతమవుతున్నారు.

**మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియోజకవర్గంలోనే అరాచకం**

పెన్షన్లు ఆపడం, ఇతర జిల్లాలకు బదిలీ చేయడం, పార్టీలు మారితే కానీ పెన్షన్ ఇవ్వము అనేది మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకర్గంలో జరుగుతోంది. ఒకవేళ ఫలానా జిల్లాలో ఉందని తెలిసినా ప్రతినెలా అంత దూరం ఖర్చులు పెట్టుకుని వెళ్లి తెచ్చుకోవడం చాలా కష్టం. వృద్ధులను ఇలా ఇబ్బందులకు గురిచేసి తమవైపుకు తిప్పుకునే ఎత్తుగడలో భాగంగా మంత్రి గొట్టిపాటి ఇదంతా చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో పరిస్థితి ఇది. మంత్రి ఆదేశాలతో ఇక్కడి పచ్చనేతలు బరితెగించి పండుటాకులను కాల్చుకు తింటున్నారు.

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయ కుండా, గతం నుంచి అమలు జరుగుతున్న పథకాలను కూడా ఆపేస్తామంటున్న కూటమి ప్రభుత్వ విధానాలను ఎలా అర్థం చేసుకోవాలి. ఆరు నెలలు తిరక్కుండానే కూటమి ప్రభుత్వం చేస్తున్న దారుణాలు పెన్షనర్ల పాలిట శాపంగా మారుతు న్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీ నెరవేర్చకపోగా, అమలు చేస్తున్న వాటిలో కూడా కోత పెడుతున్నారు. ప్రతి వైఫల్యానికి గత ప్రభుత్వాన్ని నిందించడం, ఏ పని చేయకున్నా, అన్నీ చేస్తున్నట్లు తమ అనుకూల మీడియాలో ప్రచారం చేసుకోవడం.. చంద్రబాబు ప్రభుత్వానికి అల వాటుగా మారింది. ప్రజల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుంది.

## రేవంత్ రెడ్డి లీకులిచ్చి బతుకుతున్నారు

- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి , ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి




హైదరాబాద్: అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఓ ప్రహసనంగా మార్చేసింది అన్ని వ్యవస్థలను సీఎం రేవంత్ నిర్వీర్యం చేశారు. శాసన సభ రూల్ బుక్ ప్రకారం నడవడం లేదు. లగచర్ల రైతులకు బేడీలపై రెండు రోజులుగా చర్చకు పటు ్టబడుతున్నాం.. ప్రభుత్వం పారిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి వార్తలను లీకులిచ్చి బతుకుతున్నారు.

కేసులు, అరెస్టులు అంటూ నాలుగు గోడల మధ్య ఉండి రేవంత్ వార్తలు రాయిస్తున్నారు. చర్చకు రేవంత్ మొహం చాటేస్తున్నారు. శాసనసభకు వచ్చే మొహం లేదు. ఫార్ములా-ఈ మీద దమ్ముంటే చర్చ పెట్టండి. కాంగ్రెస్ మోసాలపై చర్చకు సిద్ధం. దమ్ముంటే శాసనసభను పదిహేను రోజులు నడపండి.బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతి పనిని చర్చిద్దాం. అసెంబ్లీలో మా గొంతు నొక్కవచ్చు కానీ ప్రజాక్షేత్రంలో నొక్కలేరు. రాష్ట్రంలో పోలీస్ పాలన నడుస్తోంది. అన్నిటికి ఎదురొడ్డి ప్రజల పక్షాన పోరాడతాం. సీఎం దొంగరాతలు, తప్పుడు రాతలు పత్రికల్లో రాపిస్తున్నారు నేరుగా మమ్మల్ని ఎదుర్కొనే ధైర్యం లేదు.

### చిన్న చిన్న బిల్లులకే
## దిక్కులేని సర్కారు

- శాసనసభ క్వశ్చన్ అవర్‌లో బిల్లుల చెల్లింపు పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన ఒక్క పథకంసక్రమంగా అమలు కావడం లేదు. ఆరు గ్యారెంటీలు.. 13 హామీలు ఊసే లేదు. రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. అయినా సంవత్సర కాలంగా లక్ష 27వేల కోట్ల అప్పు తెచ్చారు. CDP,SDF ద్వారా చేప ట్టిన చిన్న చిన్న పనులకు కూడా బిల్స్ ఎందుకు క్లియర్ చేయట్లేదు? నా బాల్కొండ నియోజక వర్గంలోనే పలు కుల సంఘ భవనాలు, మహిళా భవనాలు, కళ్యాణ మండపం, బడులు, ఇప్పటి వరకు 143 పనులకు 6 కోట్ల బిల్లులు చెల్లించలేదు. 33 గుళ్లకు 3 కోట్లరూపాయల బిల్లులు చెల్లించలేదు.ఇది ఒక్క బాల్కొండ సమస్య కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల సమస్య. చిన్న బిల్లులు ప్రభుత్వం వెంటనే క్లియర్ చేయాలి. వాళ్ళు కాంట్రాక్టర్లు కాదు. విద్యా కమిటీలు, ఆయాకుల సంఘాల వాళ్ళు,మహిళా సంఘాల వాళ్ళు జమై కట్టించుకున్నారు.అట్లాంటి చిన్న చిన్న బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదు. వారు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యేలు ఈ సమస్య ఎదుర్కొంటున్నారు. అట్లాంటి చిన్న బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతున్నాం.

## కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా?

- ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా ?
- ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలి
- శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు నిర్దిష్టమైన సమాచారం ఉంది మాకు. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా ? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించింది?

మూసి కోసం రూ 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని, ఇటీవల సీఎం



రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారు? ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు ? సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే... ప్రివిలేజ్ మోషన్ ను ప్రవేశపెడతాం. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోంది.

కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవాస్తవమని స్పష్టమవుతోంది. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోంది. ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంది. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలి. కూలగొట్టిన ఇళ్లకు ఉంటే ఈఎంఐలను ప్రభుత్వం చెల్లిస్తుందా?

## స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లలో రాష్ట్రానికి అందిన నిధులెన్ని?

- లోక్‌సభలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



ఢిల్లీ: 15వ ఆర్థిక సంఘం నిధులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు మొదటి విడత అందించిన నిధులు ఎన్నని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు లోక్‌సభలో ప్రశ్నించారు. నిధులు విడుదల అయిన విషయం వాస్తవం అయితే ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేసిన టైడ్, అన్ టైడ్ గ్రాంట్ల వివరాలు తెలియజేయాలని కోరారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి ఎస్‌పీ సింగ్ భఘేల్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల (RLBలు) కోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి (FY) 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన గ్రాంట్ల మొదటి విడతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేసినట్లు ఆయన సమాధానం ఇచ్చారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు 593.26 కోట్లు టైడ్ గ్రాంట్, 395.51 కోట్ల అన్‌టైడ్ గ్రాంట్లను అందించినట్లు వివరించారు. వీటిల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లా పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలు మరియు గ్రామ పంచాయతీలకు వరుసగా 70%, 15%, 15% నిష్పత్తిలో అందించబడతాయని సమాధానం ఇచ్చారు.

# యోగీజీ.. తెలుగు భక్తుల కోసం సౌకర్యాలు కల్పించండి

- యుపి సీఎం ఆదిత్యనాథ్ యోగిని కలిసిన ఎంపి కలిశెట్టి, టీడీపీ నేత మాధవనాయుడు

లక్నో: ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్‌ని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, తెలుగు దేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మాధవ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి అయోధ్య, వారణాసి లాంటి పుణ్య క్షేత్రాలకు అత్యధికంగా తరలి వెళ్ళే తెలుగువారి సౌకర్యార్థం కొన్ని సౌకర్యాలను కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. యోగీజీ.. భక్తుల కోసం ఈ సౌకర్యాలు ఏర్పాటుచేయండి

అయోధ్య, వారణాసి నగరాల్లో తెలుగువారికి సమాచార కేంద్రాల ఏర్పాటు చేయండి.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి అయోధ్య మరియు వారణాసి



నగరాలకు వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందనీ. ఈ భక్తుల కోసం రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, విమానాశ్రయాలు, మరియు ప్రధాన ఆలయ ప్రాంతాల్లో తెలుగులో సమాచారం అందించే సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ అప్పల నాయుడు వినతి పత్రం ద్వారా కోరారు. ఇలాంటి కేంద్రాలు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, మరియు భక్తుల కోసం భాషా సమస్యలను పరిష్కరించడానికి ఎంతో ఉపయోగపడతాయనీ తెలియ జేశారు.

అయోధ్య రామమందిరం సమీపంలో తెలుగు భక్తుల వసతి ఆహార అవసరాలను తీర్చడానికై భావన నిర్మాణం కోసం భూమి కేటాయించండి: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ నుండి పెద్దఎత్తున తెలుగు భక్తులు అయోధ్య రామమందిరాన్ని సందర్శిస్తున్నారనీ, భక్తుల వసతుల కోసం అయోధ్య రామమందిరం సమీపంలో ప్రభుత్వ భూమిని కేటాయించాలని ముఖ్యమంత్రి యోగి అదిత్యనాథ్‌ని కోరారు.

ఈ భూమిలో తెలుగువారి దాతల సాయంతో భక్తుల కోసం వసతి సముదాయం నిర్మాణం చేస్తామని, అందులో భక్తులకు తక్కువ ఖర్చులో వసతి, భోజనం వంటి సౌకర్యాలు అందిఇస్తామని తెలిపారు. ఇది భక్తులకు ఆధ్యాత్మికంగా సంతృ ప్తిని కలిగించడమే కాకుండా, తెలంగాణా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల అవసరాలను తీరుస్తుందని తెలిపారు..

6
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 18, డిసెంబర్ 2024

# విద్యార్థినిని 15 సార్లు ఎలుక కొరికితే అధికారులు ఏం చేస్తున్నట్లు?

- గురుకుల హాస్టల్స్ పరిస్థితులలో మార్పు కనబడతలే..
- మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం బయటపడ్డది.
- రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి



హైదరాబాద్: ఖమ్మం జిల్లా దానవాయి గూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్లో చదువుతున్న లక్ష్మీ భవానికీర్తి అనే విద్యార్థినిని 15 సార్లు ఎలుక కొరికితే అధికారులు ఏం చేస్తున్నట్లు గురుకులాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ స్పందించే వరకు పట్టించుకోని ప్రభుత్వం. బిఆర్ఎస్ గురు కులాల బాటతో సోయి తెచ్చుకున్న ప్రభుత్వం పరిస్థితులను చక్కదిద్దుతుంది ఏమో అని అందరూ అనుకున్నారు.

పరిశీలించడానికి స్వయంగా ముఖ్యమంత్రి, మంత్రులు ఒక్కరోజు హంగామా చేసి ఫోటోలకు ఫోజులు ఇచ్చారు తప్పితే, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టినట్టు కనిపించట్లే.. మాట్లాడినంత తేలిక కాదు పరిపాలనంటే బహుశా ఇది గుంపు మేస్త్రి, సారీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలుసుకొని మసులుకుంటే బాగుంటుందేమో.

అనారోగ్యం పాలైన లక్ష్మీ భవాని కీర్తిని మెరుగైన వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

ముఖ్యమంత్రియే అన్ని శాఖలను చూడా లంటే కుదరదు. వెంటనే సాంఘిక సంక్షేమ శాఖ మరియు విద్యాశాఖలకు మంత్రులు నియమించాల్సిన అవసర మైతే ఉంది. భవిష్యత్తులో గురుకుల హాస్టల్లో ఎలాంటి సంఘటన జరగకుండా పగడ్బందీ చర్యలను తీసుకోవాలి.

# చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలి

- బాబు అవినీతి కేసులను బయటి రాష్ట్రాల్లోని హైకోర్ట్ ల్లో విచారిస్తేనే న్యాయం
- ఏపిలో అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తునారు.
- ఈ కేసుల్లో విచారణ రాష్ట్రం బయట చేపట్టాలని కోరుతున్నాం
- మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి నెల్లూరు పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజం

తాడేపల్లి: చంద్రబాబు సీఎంగా 2014-19 మధ్యలో అధికారాన్ని దుర్వినియోగం చేసి కోట్లాధి రూపాయల ప్రజాధనంను కొల్లగొట్టిన వైనంపై నమోదైన అవినీతి కేసులను ఈ రాష్ట్రం వెలుపల విచారణ జరిగితేనే న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి, వైయస్ఆర్ సిపి నెల్లూరు పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.

తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యా లయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం హెూదాలో తనపైన గతంలో నమోదైన అవినీతి కేసులను నిర్వీర్యం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

చంద్రబాబు సీఎంగా పాలించిన అయిదేళ్ళ కాలంలో రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్, ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ స్కాంల ద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనంను దోచుకున్నారు. దీనిపై వైయస్ఆర్ సిపి ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో పలు అక్రమాలు ఎపి సిఐడి, అలాగే కేంద్రప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ లు వెలుగులోకి తీసుకువచ్చాయి. ఈ కేసుల్లో కొన్నింటిపైన న్యాయస్థానాల్లో ఇప్పటికే చార్జిషీట్ లు దాఖలయ్యాయి.

చంద్రబాబు పాలనలో స్కిల్ డెవలప్ మెంట్, రాజధానిలో ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ స్కాం, ఫైబర్ నెట్ స్కాం, రాజధానిలో అసైన్డ్ భూముల కుంభకోణాలపై వచ్చిన పలు అవినీతి ఆరోపణలపై విచారణ చేయాల్సిందిగా, గత ప్రభుత్వం సిఐడిని ఆదేశించింది. సిఐడి వాటిపై కేసులు నమోదు చేసి విచారిస్తోంది. చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. తాజాగా చంద్రబాబు గతంలో తనపైన నమోదైన కేసులను నిర్వీర్యం చేస్తూ, వాటి నుంచి తప్పించుకునేందుకు, ఆ కేసుల్లో ఎక్కడ శిక్ష పడుతుందోనన్న భయంతో ఆధారాలను రూపుమాపుతున్నారు. చంద్రబాబు తన పాత్ర ఉన్న కేసుల నుంచి తప్పించు కునేందు ఆ కేసులతో సంబంధం ఉన్న శాఖల్లో తనకు అనుకూలమైన వారిని ముందుగా నియమిం చుకుంటున్నా. వారి ద్వారా ఆ ఫైళ్ళను ఆధారాలను ధ్వంసం చేస్తున్నారు. చంద్రబాబు బెయిల్ పై ఉన్నారు. గతంలో అరెస్ట్ అయినప్పుడు ఎన్నోరకాల మాటలు మాట్లాడారు.. తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు.

ఆనాడు సాక్ష్యాలను తారుమారు చేయకూడదు, సాక్ష్యులను ప్రభావితం చేయకూడదనే షరతులపైనే న్యాయస్థానం చంద్రబాబుకు ముందు తాత్కాలిక బెయిల్, ఆ తరువాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను



గౌరవించకుండా ఈ రోజు ఆయన ప్రధాన నిందితుడుగా ఉన్న స్కిల్ స్కాం, ఇన్నర్ రోడ్ అలైన్ మెంట్ స్కాం, ఫైబర్ నెట్ స్కాం, రాజధానిలో అసైన్డ్ ల్యాండ్ స్కాం లను చార్జిషీట్ ల దశలోనే నిర్వీర్యం చేయడం, కోర్ట్ లో ఆధారాలు లేకుండా దాఖలు చేసేలా తన అధికారంను దుర్వినియోగం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబుపై ఉన్న కేసులకు సంబంధించి, న్యాయస్థానం నుంచి అదనపు వివరాల కోసం వచ్చిన రికార్డ్లు కు ఎటువంటి ఆధారాలను జోడించకుండా జాప్యం చేస్తూ, ఏదో ఒక విధంగా వాయిదాలు వేస్తున్నారు. చార్జ్ షీట్ లు వేయకుండా తప్పించుకుంటున్నారు.

సుప్రీంకోర్ట్ లో 2023 డిసెంబర్ లో మా ప్రభుత్వం చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని పిటీషన్ వేసింది. కోర్ట్ ఇచ్చిన ఆదేశాలకు భిన్నంగా ఆయన వ్యవహరిస్తున్నారంటూ కోర్ట్ కు చెప్పడం జరిగింది. ఈ రోజు ప్రభుత్వం మారగానే ఆ పిటీషన్ కు కూటమి ప్రభుత్వం ఎక్కడా సహకరించకుండా, రాష్ట్ర ప్రభుత్వ తరుపు న్యాయవాది వాయిదాల మీద వాయిదాలు తీసుకుంటున్నారు. ఈ మధ్య కూడా సుప్రీంకోర్టు దానిపైన తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది.

చివరికి తాను ఢిల్లీలో లేను, వర్చ్యువల్ విధానంలో హాజరవుతానంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. నేరుగా హాజరుకాకుండా వర్చ్యువల్ గా హాజరుకావడం సరికాదని కూడా సుప్రీంకోర్టు పదేపదే చెబుతోంది. ఎవరు ఎన్ని చెప్పినా న్యాయస్థానాలపైనా, ప్రజాస్వామ్యం పైనా చంద్రబాబుకు గౌరవం లేదు. చంద్రబాబు కోసమే నిబంధనలకు విరుద్ధంగా అధికారులు పనిచేస్తున్నారు. చంద్రబాబుబెయిల్ రద్దు పిటీషన్ పై సుప్రీంకోర్ట్ విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. అందుకే ఈ కేసులపై విచారణ ఎపిలో జరగకూడదని వైయస్ఆర్ సిపి డిమాండ్ చేస్తోంది. ప్రజాధనంను దోచుకున్న దొంగలకు శిక్ష పడాలంటే రాష్ట్ర వెలుపలే ఈ కేసులను విచారించాలి. గతంలో పలు రాష్ట్రాల్లో ఇలాంటి కేసులను పక్క రాష్ట్రాల్లో విచారించాయి. దీనిపై వైయస్ఆర్ సిపి న్యాయ పోరాటం చేస్తుంది.

# దళిత సర్పంచ్ పూరిపాకలు తగులబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి.

- వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు డిమాండ్

ఒంంగోలు: ఒంగోలు అసెంబ్లీ పరిధిలో ఉలిచి గ్రామంలో దేవరంపాడు గ్రామసర్పంచ్ కనుమూరి మహాలక్ష్మికి చెందిన పూరిపాకలు తగులబెట్టిన ప్రాంతాన్ని ఉలిచిగ్రామంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చుండూరు రవితో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు సందర్శించారు.

ఈ సందర్భంగా కనకారావు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులపై దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, ఎన్డీయే కూటమికి దళితులు ఓట్లు వేయలేదనే కక్షతో వేదింపులకు గురిచేస్తున్న క్రమంలోనే దళిత సర్పంచ్ మహాలక్ష్మి కి చెందిన పూరిపాకలు తగులబెట్టటం,పాకల్లో ఉన్న పొగాకు నారు మూటలు, ఎరువులు తదితర సామాగ్రి కాలిపోయి సుమారు మూడు లక్షల వరకు నష్టపోయారని తెలిపారు.

దళితుల సంక్షేమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్మరించిం దనే అపోహలు సృష్టించి ఎన్నికల్లో లబ్ధి పొందిన టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్ బుక్ రాజ్యాంగ అమలుచేస్తూ దళితులకు రక్షణ లేకుండా చేస్తున్నారని, ఈ ఆరునెలల్లో ఐదుగురు దళితులు చనిపోవడమే కాకుండా షుమారు ఐదు వందలకు పైగా దళిత మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయని,ఇది టీడీపీ దళితులు ఓట్లు వేసినందుకు



గిఫ్ట్ లుగా ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ, కనుమూరి నాగరాజు,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్ మెదడుకు డ్యామేజి

- కోలుకోవడానికి చాలా సమయం
- పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్



హైదరాబాద్: శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లు బులెటిన్ విడుదల చేశారు. ఇవాళ ప్రభుత్వం తరఫున నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా బాలుడు శ్రీతేజ్ చికిత్స పొందుతున్న కిమ్స్ ఆసుపత్రి వద్దకు వచ్చారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్ మెదడుకు డ్యామేజి జరిగిందని బులెటిన్ లో పేర్కొన్నట్టు సీవీ ఆనంద్ తెలిపారు. కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, మెదడు దెబ్బతిన్న కారణంగా చికిత్స చాలాకాలం కొనసాగించాల్సి ఉంటుందని డాక్టర్లు చెప్పారని మీడియా వివరించారు.


హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సంధ్య థియేటర్ వద్ద పుష్ప-2 ప్రీమియర్స్ సందర్భంగా తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందడం తెలిసిందే. ఈ ఘటనలో ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి గత రెండు వారాలుగా ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు.

# టీడీపీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నందుకు నన్ను క్షమించండి!

- పార్టీ ప్రమేయం, నా ప్రమేయం లేకుండా జరిగిన పొరపాటు అది
- గౌడ సంఘీయుల్లో వైసీపీ సానుభూతిపరులు ఉన్నారు.. వారివల్లనే జోగి వచ్చి ఉంటాడు
- ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉండడంతో ఆహ్వానపత్రికను పూర్తిగా గమనించలేదు
- చంద్రబాబు, లోకేష్ నాకు చాలా గౌరవం ఇచ్చారు...దాన్ని నిలబెట్టుకుంటాను
- వైసీపీ తాను నుండి నన్ను నేను చింపుకుని బయటకు వచ్చేశాను... టీడీపీ నన్ను ఆదరించింది
- టీడీపీ కార్యకర్తలు, నాయకుల కోసమే నేను అహర్నిశలు పనిచేస్తున్నాను
- భవిష్యత్తులో ఇలాంటి పొరపాటులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాను
- సమాచార, పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

మంగళగిరి, మహానాడు: బలహీన వర్గాల నాయకుడు, సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈ నెల 15న జరిగింది. అయితే, ఇందులో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యకర్తలు బాధపడే సంఘటన జరిగింది. దీని విషయంలో పార్టీ కార్య కర్తలు నన్ను క్షమించాలని కోరుతున్నానని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్దార్ గౌతు లచ్చన్న కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొనడం మీద వివిధ పత్రికల్లో రకరకాల కథనాలు వచ్చాయి. కొన్ని పత్రికల్లో ఉద్దేశపూర్వకంగా, తెలిసి కూడా టీడీపీ నాయకులు జోగి రమేష్ పాల్గొన్న కార్యక్ర మంలో పాల్గొన్నారు అనే విమర్శలు వచ్చాయి.

చంద్రబాబు, లోకేష్ నాకు ఇచ్చిన గౌరవాన్ని నేను ఎప్పుడూ కూడా జీవితంలో మర్చిపోలేను. నన్ను ఆదరించిన కార్యకర్తలు మనోభావాలు దెబ్బతీసినందుకు మరోసారి క్షమాపణ చెప్తున్నాను. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు కార్యకర్తలకు తెలియజేయాలని మీడియా ముందుకు వచ్చాను. ఈ కార్యక్రమాన్ని పార్టీ రహితంగా, టీడీపీ మంత్రిగా, నూజివీడులో టీడీపీ అభ్యర్థిగా విగ్రహావిష్కరణకు



నా సహాయ సహకారాలు ఉంటాయని నా అవసరం ఏమున్నా నేను చేస్తానని గౌడ సంఘీయ సోదరులకు నేను వివరించాను. ఈ కార్యక్రమానికి ఆహ్వానించే అతిథుల నుంచి కార్యక్రమ ఏర్పాట్ల వరకు టీడీపీకి గానీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మండల అధ్యక్షులకు గానీ, ఎటువంటి ప్రమేయం లేదని మనవి చేస్తున్నా. ఈ కార్యక్రమంలో కేవలం గౌడ సంఘానికి సంబంధించిన వారు మాత్రమే నిర్ణయించారు. ఈ నెల ఎనిమిది, తొమ్మిది తారీఖుల్లో కార్యక్రమాన్ని ఏ తారీఖులో జరపాలో నిర్ణయించేందకు గౌడ సంఘ నాయకులు నా దగ్గరకు వచ్చారు. 15న చేయలని నిర్ణయించి పంపించాను.

ఆ తర్వాత నాకు ఇన్విటేషన్ పంపించినా అది పూర్తిగా చదివే సమయం లేక పూర్తిగా గమనించలేదు. 15 వ తారీఖు ఐ అండ్ పీఆర్ మీటింగ్ ఉందని విగ్రహావిష్కరణకి రాలేనని కార్యక్రమాన్ని మీరే చేయాలని వాళ్లతో చెప్పాను. మీరు తప్పకుండా రావాలి, మీకోసం ప్రోగ్రాం మధ్యాహ్నానికి వాయిదా వేస్తామని చెప్పారు. దానికి నేను ఒప్పుకుని ఐ అండ్ పీఆర్ మీటింగ్ పూర్తిచేసుకుని కార్యక్రమానికి హాజరయ్యాను. అక్కడ ఆ వ్యక్తిని చూసి నేను షాక్ కు గురయ్యాను. ఇది గౌడ సంఘం కార్యక్రమం కాబట్టి అలా చెయ్యాలి, ఇలా చెయ్యాలనే సలహాలు ఇవ్వకూడదని భావించి వాళ్లకు సూచనలు ఇవ్వలేదు. దానికి కూడా కార్యకర్తలకు క్షమాపణలు చెప్తున్నా. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులందరూ కూడా టీడీపీ నాయకులే ఉన్నారు.

నాకు జోగి రమేష్ కు వ్యక్తిగతంగా బలమైన సంబంధాలు ఏమీ లేవు. గతంలో నాపై తప్పుడు ఆరోపణలు చేసి నన్ను ఇబ్బంది పెట్టిన ఘటనలు కూడా చాలా ఉన్నాయి. ఇది ఉద్దేశ పూర్వకంగా జరిగినది కాదని కార్యకర్తలకు మరోసారి చెప్తున్నా. అక్కడ జరిగిన ర్యాలీలో కూడా టీడీపీ పార్టీ కోసం కష్టపడిన వారు, నా విజయం కోసం సహరించిన వారే ఉన్నారు. అక్కడ ఎలాంటి గొడవ జరిగినా పార్టీకి కార్యకర్త లకు చెడ్డ పేరు వస్తుందేమోనని భావించి నేను ఏం మాట్లడలేకపోయాను.

చంద్రబాబు, లోకేష్ నన్ను నమ్మి నాకు గౌరవప్రదమైన హెూదా నాకు ఇచ్చినందుకు నేనెప్పుడూ పార్టీ కోసం, కార్యకర్తల బలాన్ని పెంచడం కోసం కార్యకర్తల అవసరాలని తీర్చే విధంగా పోరాటం చేస్తానని మనివి చేస్తున్నాను. పత్రికల్లో వచ్చిన అవాస్తవాలను ఎవరూ నమ్మొద్దు. నేను ఆ తానులోనుంచి నన్ను నేను చీల్చుకుని టీడీపీలోకి చేరానని అందరికీ చెప్తున్నా. నేనెక్కడా కూడా పార్టీ సిద్ధాంతాన్ని గానీ, పార్టీ విషయాలన్ని గానీ ప్రజల వద్దకు తీసుకెళ్లే విషయంలో వెనుకంజ వేయను. గత రెండు రోజులుగా వచ్చే పత్రికల్లో చూస్తే వైసీపీ పార్టీ వాళ్లను నేను విమర్శించిన వార్తలు కూడా వచ్చాయి అలాంటిది నేను వాళ్లకు అనుకూలంగా ఉన్నదనేది అబద్ధమని ఈ సంఘటన ఉద్దేశపూర్వకంగా జరిగినది కాదని విన్నవించుకుంటున్నా.

నేను ఎన్నికలకు 5,6 నెలల ముందు పార్టీలో చేరినా టీడీపీ కార్యకర్తలు నన్ను నమ్మి, ఆదరించి నూజివీడులో నన్ను గెలిపించారు. నా వ్యవహార శైలి, పనితనం గమనించినట్ల యితో నేనెప్పుడూ కూడా పార్టీలో కార్యకర్తలను బలోపేతం చేయడానికి, గ్రామాల్లో ఎలాంటి వివక్ష లేకుండా చూసేందుకు టీడీపీకి మేలు చేయడానికే ప్రయత్నిస్తున్నానని నేను అందరికీ మనవి చేస్తున్నా. ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కూడా వైసీపీ కార్యకర్తలకు నేను సపోర్ట్ చేస్తున్నాననే విమ ర్శలు వచ్చాయి. నేను కేవలం నీటి సంఘాల అధ్యక్షుల్లో 50 శాతం ఎస్సీ, బీసీలకు వచ్చేలా చూడాలని మా నియోజకవర్గ నాయకత్వానికి సూచించాను.

నేను ఎవరి పేర్లు సూచించలేదు. డీసీ ఎన్నికల్లోనూ నేను ఎక్కడా జోక్యం చేసుకోలేదు. నాయకత్వానికే ఆ బాధ్యతను అప్పజెప్పి, వారికి సహకరిస్తానని చెప్పాను. నేను వైసీపీ, కాంగ్రెస్ లో ఉండి వచ్చాను. ఆ సమయంలో నేను సామా న్యులకు దగ్గరగా ఉండేవారిని. ఆ పరిచయాలతో వారిని కూడా టీడీపీలోకి తీసుకొచ్చి పార్టీని బలోపేతం చేయాలని ప్రయత్నం చేస్తున్నాను. వైసీపీ లో ఉన్న కార్యకర్తలు నావద్దకు వస్తే టీడీపీలో చేరితేనే నా దగ్గరకు రావాలని చెబుతున్నాను. రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ టీడీపీ జెండా ఎగరేయాలని చూస్తున్నాను. నేను వైసీపీ తానులో ఉన్నా... దాని నుండి నన్ను నేను ఆ తాను నుండి చింపుకుని వచ్చి చంద్రబాబు, లోకేష్ వద్దకు వచ్చాను. వారు నాకు చాలా గౌరవం ఇచ్చారు. దాన్ని నిలబెట్టుకుంటాను. రానున్న రోజుల్లో టీడీపీ కార్యకర్తల మనోభావాలు జరగకుండా చూసేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటానని తెలియజేస్తున్నాను.

పార్టీలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా జరిగిన ఘటనకు చింతిస్తున్నాను. వైసీపీ కార్యకర్తలు నేను ఉద్దేశపూర్వకంగానే ఈ కార్యక్రమం చేశానని ట్రోల్ చేస్తున్నాను. దీన్ని నేను ఖండిస్తున్నాను. వైసీపీ సోషల్ మీడియాకు ఇలా ట్రోల్ చేయడం అలవాటే. జోగి రమేష్ ఈ కార్యక్రమానికి హాజరుకావడం మంచిది కాదని నేను భావిస్తున్నాను. సర్ధార్ గౌతులచ్చన్న కాంస్యవిగ్రహావిష్కరణ కార్యక్రమం నా ఆధ్వర్యంలో లేదా గౌతు శిరీష ఆధ్వర్యంలో చేసి ఉంటే మేం తగు జాగ్రత్తలు తీసుకునేవాళ్లం. గౌడ కులానికి చెందిన పెద్దలు ఈ కార్యక్రమం చేయడం, ఆ కార్యక్రమంలో మేం పాల్గొనడం వల్ల మాపై నిందలు వచ్చాయి.

పార్టీ కార్యకర్తల్లో కూడా ఓ చెడు ఉద్దేశం వెళ్లింది. నాకు సర్దార్ గౌతు లచ్చన్న కాంస్యవిగ్రహావిష్కరణకు సంబంధించి వచ్చిన ఆహ్వాన పత్రికను నేను పూర్తిగా గమనించకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. జోగి రమేష్ ను ఎవరు ఆహ్వానించారో కూడా నాకు తెలియదు. నిర్వాహకులు కూడా జోగి రమేష్ను ఆహ్వానించలేదని చెప్పారు. గౌడ సంఘీయుల్లో వైసీపీ సానుభూతిపరులు ఉండడంతో ఈ పొరపాటు జరిగిం దని మేం భావిస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాను.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 18, డిసెంబర్ 2024


# మంచు మనోజ్ చెప్పేవన్నీ అబద్దాలే...

- **పోలీసులకు తల్లి నిర్మల లేఖ**



**హైదరాబాద్, మహానాడు:** మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో మరో ఆశ్చర్యపరిచే విషయం వెలుగులోకి వచ్చింది. శనివారం బర్త్‌డే రోజు తన కుటుంబంపై హత్యాయత్నం జరిగిందని మనోజ్ ఆరోపించారు. కానీ ఇదంతా అబద్ధమని అతని తల్లి నిర్మల పోలీసులకు లేఖ రాశారు.

'డిసెంబరు 14వ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా పెద్ద కుమారుడు విష్ణు జల్లపల్లి ఇంటికి కేకు తీసుకొచ్చి సెలబ్రేట్ చేశాడు. దీనికి నా చిన్న కుమారుడైన మనోజ్.. ఇంటికి వచ్చిన విష్ణు ఫుటేజ్‌ని బయట పెట్టి, విష్ణు గొడవ చేసినట్టు లేనిపోని అభాండాలు వేసి పోలీస్ కంప్లెయింట్ ఇచ్చినట్టు తెలిసింది.

నా పుట్టినరోజు సందర్భంగా విష్ణు కేక్ తీసుకుని ఇంటికి వచ్చాడు. తన రూములో ఉన్న సామాను తీసుకున్నాడు. ఉన్న కొద్దిసేపు నాతో ఉండి కేక్ కట్ చేయించి సెలబ్రేట్ చేశాడు. నా చిన్న కొడుకైన మనోజ్ ఈ ఇంట్లో ఎంత హక్కు ఉందో, నా పెద్ద కొడుకు అయిన విష్ణుకి అంతే హక్కు ఉంది. నా పెద్ద కొడుకు అయిన విష్ణు ఎటువంటి దౌర్జన్యంతో కానీ, మనుషులతో కానీ ఇంట్లోకి రాలేదు, గొడవ చేయలేదు. మనోజ్ కంప్లయింట్ చేసిన దానిలో నిజం లేదు. ఈ ఇంట్లో పని వాళ్ళు కూడా 'మేమిక్కడ పని చేయలేమని', వాళ్ళే మానేశారు. ఇందులో విష్ణు ప్రమేయం ఎంతమాత్రం లేదు.' అని ఆలేఖలో పేర్కొన్నారు.



## మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్ మంత్రి లోకేష్

- **రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంగళగిరి శాలువా బహూకరణ**
- **మంత్రి లోకేష్ బాటలోనే భార్య బ్రాహ్మణి, తల్లి భువనేశ్వరి**

**అమరావతి, మహానాడు:** మంగళగిరి చేనేతలంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. చేనేతలు తమ ఆత్మబంధువులని చెప్పే మంత్రి నారా లోకేష్ కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా ఆచరణలో అభిమానాన్ని చూపుతుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే మంగళగిరి చేనేతలకు మంత్రి నారా లోకేష్ తోపాటు ఆయన భార్య బ్రాహ్మణి, తల్లి భువనేశ్వరి అనధికార బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. అవకాశం వచ్చిన ప్రతిసారీ మంగళగిరి చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తున్నారు.



తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎయిమ్స్ లో కాన్వకేషన్ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి చేనేతలు నేసిన శాలువను ఆమెకు బహూకరించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర ప్రముఖులను కలిసినపుడు కూడా ఆయన మంగళగిరి శాలువాలతోనే వారిని సత్కరించారు. లోకేష్ భార్య బ్రాహ్మణి, తల్లి భువనేశ్వరి మంగళగిరి చీరలను ధరిస్తూ వాటి ప్రాశస్త్యాన్ని ప్రమోట్ చేస్తూ వస్తున్నారు. ఇదిలావుండగా ప్రతిపక్షంలో ఉండగానే మంత్రి లోకేష్ మంగళగిరిలో వీవర్స్ శాలను ఏర్పాటుచేసి, ఇక్కడి చేనేతలు తయారుచేసిన వస్త్రాల మార్కెటింగ్ కోసం టాటా టనేరియాతో అనుసంధాన వ్యవస్థను ఏర్పాటు చేశారు. మంగళగిరి చేనేతను పునరుజ్జీవింప జేసేందుకు మంత్రి లోకేష్ చేస్తున్న కృషి మంగళగిరిలోని చేనేతలు మురిసిపోతున్నారు.

## రేవంత్ పేరు చెప్పనందుకే అర్జున్ అరెస్ట్


- **మాజీ మంత్రి ఎర్రబెల్లి సంచలన ఆరోపణ**



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పే క్రమంలో అల్లు అర్జున్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును మరిచిపోయారని, అందుకే అతనిని అరెస్ట్ చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకరరావు సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోంద ని, లగచర్ల రైతులకు బేడీలు వేసి భూములు లాక్కున్నారని మండిపడ్డారు. కల్తీ ఆహారం విషయంలో కేసు పెట్టవలసి వస్తే మొదట ముఖ్యమంత్రి పైనే పెట్టాలన్నారు.

అల్లు అర్జున్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, లగచర్ల రైతులపై కుట్రపూరితంగా కేసులు పెట్టారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

హాస్టళ్లు, గురుకులాల్లో కల్తీ ఆహారంతో విద్యార్థులు చనిపోతున్నారని, చాలామంది అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందు ప్రభుత్వం వాటిపై దృష్టి సారించాలన్నారు.



## ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై సౌర విద్యుత్ వెలుగులు

**అమరావతి, మహానాడు:** ఏపీలోని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల ఇళ్లపై సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. పీఎం సూర్యఘర్ పథకం కింద లబ్ధిదారుల ఇళ్లపై మూడు కిలోవాట్ల విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటును ఎస్సీ, ఎస్టీలకు అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు అయ్యే ఖర్చును కేంద్రం ఇచ్చే రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వమే భరించనుంది.

## ఏపీలో పీఎం కిసాన్ నిధిలో 62 వేల మంది రైతులకు లబ్ధి జరగటం లేదు

- **గత ఐదేళ్లుగా కేంద్రం అప్‌డేట్ చేయటం లేదు**
- **లోక్ సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణ దేవరాయలు**




**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 41లక్షల 84 వేల మంది రైతులు అర్హులు ఉండగా, ప్రస్తుతం 41లక్షల 22వేల మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారని టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు లోక్ సభలో ప్రస్తావించారు. దాదాపు 62 వేల మంది రైతులకు లబ్ధి జరగటం లేదని, అందుకు ఈ పాలసీను గత ఐదేళ్లుగా అప్ డేట్ చేయకపోవటమే ప్రధాన కారణం అని మాట్లాడారు. 2018 డిసెంబర్ -2019 ఏప్రిల్ వరకు భూములు ఎవరి పేరుపై ఉన్నాయో వారినే పీఎం కిసాన్ లో పరిగణలోకి తీసుకున్నారని, కానీ ఆ తర్వాత చాలా మంది రైతులు గిఫ్ట్ డీడ్, విక్రయాలు, వారి పిల్లలకి ఇచ్చారని ప్రస్తావించారు. కేవలం అప్ డేట్ జరగక పోవడం వల్లనే అర్హులైన రైతులకు లబ్ధి జరగలేదని, మా రాష్ట్రం లోనే కాదు ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ పథకం విషయంలోనే ఇదే పరిస్థితి అని లేవనెత్తారు. ఈ డేటాను ఎప్పుడు అప్ డేట్ చేస్తారు? మిగతా రైతులకు ఎప్పుడు లబ్ధి చేకూరుస్తారు? అని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కేంద్రాన్ని ప్రశ్నించారు.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా దేశ వ్యాప్తంగా కోటి మంది రైతులకు లబ్ధి చేకూరుస్తూ.. పీఎం కిసాన్ పాలసీని ప్రారంభించామని, తర్వాత మరో 25 లక్షలు మందిని ఈ పథకంలో చేర్చాం, భవిష్యత్ లో అర్హులైన వారిని చేర్చే ప్రణాళికతో ఉన్నామని అన్నారు. ఈ పథకానికి సంబంధించిన కొంత వివరాలు రాష్ట్రాల నుండి అందలేదని, అవి రాగానే అప్ డేట్ చేస్తామని వివరణ ఇచ్చారు.

## జమిలీకి టీడీపీ మద్దతు

- **వికసిత్ భారత్ లో భాగస్వామ్యమే లక్ష్యం**
- **ఎన్నికల ఖర్చు తగ్గే అవకాశం**
- **గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**



**గుంటూరు, మహానాడు:** వన్ నేషన్- వన్ ఎలక్షన్ కు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ(టీడీపీ) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. వికసిత్ భారత్ 2047 ద్వారా దేశ నిర్మాణానికి చేపట్టిన కార్యక్రమాలకు టీడీపీ కట్టుబడి ఉందని తెలిపారు. దేశ సమాఖ్య స్ఫూర్తి, పురోగతి, అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు వికసిత్ ఆంధ్ర 2047ను అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.

### అనేక ప్రయోజనాలు

వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు . 2019 లోక్ సభ ఎన్నికలకు సుమారు రూ.6 వేల కోట్లు 2024 లో రూ.10 వేల కోట్లపైగా ఎన్నికల కమిషన్ ఖర్చు చేసినట్టు ముసాయిదా ఉందని వివరించారు. రెండు ఎన్నికలనూ ఒకేసారి నిర్వహిస్తే ఖర్చులు 40 శాతం తగ్గే అవకాశం ఉందని, దీంతో పాటు ఏడు శాతం వరకు ఓటింగ్ పెరుగుతుందని తెలిపారు.

### ఖర్చులు - విధులు

దేశంలో రాజకీయ పార్టీలకు లక్ష కోట్లపైగా ఎన్నికల ఖర్చు అవుతుందని, ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఈ ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు. గత ఆరు నెలల్లో రాష్ట్ర స్థాయిలో మూడు ఎన్నికలు జరిగాయని, ఈ కారణంగా అధికార యంత్రాంగం రెగ్యులర్ విధులకు ఆటంకం కలుగుతుందని వివరించారు. విడతల వారీగా ఎన్నికలను నిర్వహించడం ద్వారా ఆ ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటుందని పెమ్మసాని తెలిపారు.

## హాస్టళ్లలోకి బయట ఆహారం రానివ్వొద్దు

- **రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం**
- **రాంపురం గురుకుల పాఠశాల విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా!**
- **డిశ్చార్జి చేసినా హాస్టల్ లో వైద్య సిబ్బంది పర్యవేక్షణలోనే ఉంచాలని మంత్రి ఆదేశం**



**అమరావతి, మహానాడు:** రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లోకి బయట ఆహారాన్ని తీసుకురానివ్వొద్దని బీసీ సంక్షేమ శాఖాధికారుల, హాస్టల్ సిబ్బందిని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు సోమవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం రాంపురం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన 13 మంది బాలికలు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. రాంపురం ప్రాథమిక వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అందజేసిన అనంతరం మంగళవారం ఉదయం వారిని డిశ్చార్జి చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సవిత... విద్యార్థినులతోనూ, వైద్యులతోనూ, గురుకుల సిబ్బందితోనూ ఫోన్లో మాట్లాడారు. కలుషిత ఆహారం తీసుకోవడం వల్లే విద్యార్థినులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని మంత్రితో వైద్యులు తెలిపారు.

విద్యార్థినులంతా కోలుకున్నారని, వారిని డిశ్చార్జి చేశామని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం హాస్టల్ లోనే విద్యార్థినులు విశ్రాంతి తీసుకుంటున్నట్టు గురుకుల సిబ్బంది తెలిపారు. బాలికలను డిశ్చార్జి చేసినా హాస్టల్ లోనే వైద్యుల పర్యవేక్షలోనే ఉంచాలని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితి నివేదికలు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. గురుకుల పాఠశాలల మిగిలిన విద్యార్థినుల పరిస్థితిపైనా మంత్రి ఆరా తీశారు.

వారంతా బాగున్నారని, ఆదివారం కావడంతో, హాస్టల్ చుట్టు పక్కల ఉన్న షాపుల నుంచి కూడా ఆహార పదార్థాలను కొనుగోలు చేసి విద్యార్థినులు తిన్నారని తెలిపారు. అటువంటి వారే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. దీనిపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం చేశారు. హాస్టల్ లోకి బయట ఆహారం తీసుకురానివ్వొదని ఆదేశించారు. విద్యార్థిను లను ఎట్టి పరిస్థితుల్లోనూ హాస్టల్ నుంచి బయటకు వెళ్లనీయొద్దని మంత్రి సవిత ఆదేశించారు.



## ప్రభుత్వాస్పత్రికి కరెంటు బిల్లు పోటు!

- **మూసేసిన వైద్యులు... రోగుల అవస్థలు**

**దాచేపల్లి, మహానాడు:** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని లాలా బజారులో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని కరెంటు బిల్లు కట్టలేదని వైద్యులు మూసేశారు. గత వైసీపీ హయాంలో సుమారు రెండు కోట్ల వ్యయంతో ఈ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పేద ప్రజలకు ఉపయోగపడేలా నిర్మించారు. సుమారు 10, 000 వేల మంది జనాభా కి ఉపయోగపడే ఈ ప్రభుత్వ ఆస్పత్రిని కరెంట్ బిల్లు పెండింగ్‌లో ఉన్న కారణంతో మూసి వేయడం చాలా దారుణం అని ప్రజలు మండిపడుతున్నారు. అన్ని వైద్య సదుపాయాలు కలిగి ఉన్న ఈ ఆస్పత్రి పేదప్రజలకి చాలా ఉపయోగపడుతుందని వెంటనే ప్రభుత్వం స్పందించి కరెంటు సౌకర్యాన్ని కలిగించి, పునఃప్రారంభిం చాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ సమస్యని ప్రభుత్వం పట్టించు కోకపోతే ధర్నాకు దిగుతామని స్థానికులు హెచ్చరించారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్

- **అజీజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బోర్డు సభ్యులు**
- **అబ్దుల్ అజీజ్‌ను చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల**

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా నెల్లూరుకు చెందిన మాజీ మేయర్, టీడీపీ నాయకుడు అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వక్ఫ్ బోర్డు సభ్యుల మొదటి సమావేశం మంగళవారం జరిగింది. బోర్డు సభ్యుల మొదటి సమావేశంలోనే చైర్మన్ గా అబ్దుల్ అజీజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత



ప్రభుత్వ హయాంలో జారీ అయిన మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు జీవో -47 ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ జీవో-75 విడుదల చేసిన విషయం విదితమే.

2023 అక్టోబరు 21న అప్పటి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పాటు కోసం నామినేట్ చేయబడ్డ సభ్యుల నియామకాల తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ రకాల న్యాయపరమైన సమస్యల తలెత్తిన కారణంగా అప్పటి నుంచి వక్ఫ్ బోర్డులో పరిపాలన శూన్యత ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారించడం, రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నేతృత్వంలో కార్యాచరణ చర్యలు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పదమైన జీవోను రద్దు చేస్తూ నూతనంగా జీవో నెంబర్ 75 ను ప్రభుత్వం జారీ చేసింది. తదనంతరం వక్ఫ్‌బోర్డు సభ్యులను నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం నియమించింది. బోర్డు సభ్యుల నిర్ణయం మేరకు అబ్దుల్ అజీజ్ ను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం జీవో చేసింది. నియమ నిబంధనలకు అనుగుణంగా వక్ఫ్ బోర్డు ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేసినట్టు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని అక్రాంతమైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఉన్న భూములను పరిరక్షించుకోవడంపై కొత్త బోర్డు కు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన బాధ్యతలు అప్పజెప్పినట్టు మంత్రి తెలిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 18, డిసెంబర్ 2024

# అధైర్య పడొద్దు... అండగా నిలుస్తా....!

- మంత్రి నారా లోకేష్ భరోసా
- రాష్ట్రం నలుమూలల నుంచి వినతుల వెల్లువ
- 52వ రోజు ప్రజాదర్బార్ కు బారులు తీరిన బాధితులు

**అమరావతి, మహానాడు:** భూ సమస్యలతో కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, పథకాలు ఇప్పించాలని మరికొందరు... ఇలా సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న ప్రజలకు ఆశాకిరణంలా కన్పిస్తున్నారు మంత్రి నారా లోకేష్. రాష్ట్రవ్యాప్తంగా తరలివస్తున్న బాధిత ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తున్నారు యువనేత లోకేష్. ఉండవల్లి నివాసంలో 52వ రోజు నిర్వహించిన ప్రజాదర్బార్ కు వినతులు వెల్లువెత్తాయి. రాష్ట్రం నలుమూలల నుంచి భారీఎత్తున తరలివచ్చిన బాధిత ప్రజలకు మీకు అండగా ఉంటానంటూ లోకేష్ స్వాంతన కల్పిస్తున్నారు. మంత్రి లోకేష్ ను కలుస్తున్న వారిలో భూ బాధితులే అధికంగా ఉంటుండటంతో రెవిన్యూ, పోలీసు అధికారులు సమన్వయంగా సమస్యలకు పరిష్కారం చూపాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధితులు మళ్లీ తనను కలవకుండా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని లోకేష్ సూచించారు. నర్సరావుపేట సమీపంలో ప్రతిపాదించిన జాతీయ రహదారి ఎలైన్ మెంట్ మార్పుచేయాలంటూ ప్రభావిత ప్రజలు ఎమ్మెల్యే అరవిందబాబుతో కలిసివచ్చి లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు.

## మంత్రి లోకేష్ దృష్టికి వచ్చిన వినతులు

చీరాల ఓడరేవు నుంచి నకరికల్లు వరకు 167ఎ 4లైన్ల జాతీయ రహదారిని ఎన్ హెచ్ఎఐ అధికారులు 2022లో ప్రతిపాదించారు. ఇందులో అంతర్భాగంగా ఉన్న నర్సరావుపేట బైపాస్ నిర్మాణానికి 3 ఆప్షన్లు ఇచ్చారు. ఇందులో నర్సరావుపేట దక్షిణం వైపు బైపాస్‌కు ప్రతిపాదించిన ఆప్షన్ -3 వల్ల 5 గ్రామాల ప్రజలు పెద్దఎత్తున రైతులు నష్టపోవాల్సి వస్తుంది. రైతులకు తక్కువ నష్టం కలిగించే ఆప్షన్ -2ను అమలు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే అరవిందబాబు నేతృత్వంలో మంత్రి లోకేష్ ను కలిసి విన్నవించారు.

- కరోనా సమయంలో తన బిడ్డ వైద్యం కుదువపెట్టిన బంగారాన్ని తిరిగి ఇవ్వకుండా మేనమామ వేధిస్తున్నారని జగ్గయ్యపేట నియోజకవర్గం తోటచర్లకు చెందిన గుమ్మడివెల్లి పద్మావతి ఆవేదన వ్యక్తం చేసింది. కరోనా సమయంలో నా బిడ్డ వైద్యం కోసం 120 గ్రాముల బంగారాన్ని కుదువపెట్టి మేనమామ వెంకటేశ్వరరావు వద్ద రూ.3 లక్షలు అప్పు తెచ్చాం. వైద్యం చేయించినా మా బిడ్డ బతకలేదు. 2019 ఎన్నికల సమయంలో మా రెండో బిడ్డ యాక్సిడెంట్ లో చనిపోయాడు. ఇద్దరు బిడ్డలను పోగొట్టుకొని కడుపుకోతతో ఉన్న మేం అప్పుగా తీసుకున్న రూ.3 లక్షలు ఇస్తామని చెబుతున్నా బంగారం ఇవ్వడం లేదు. దీనిపై డిఎస్పీ నుంచి ఎస్ఐ వరకు పలుమార్లు కలిసినా న్యాయం జరగలేదు. తమ కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా పద్మావతి కన్నీళ్ల పర్యంతమైంది.
- పుట్టుకతో తీవ్ర అనారోగ్యంతో జన్మించిన తమ బిడ్డకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బద్వేలుకు చెందిన ఎల్.కొండమ్మ విన్నవించింది. ఒళ్లంతా పొక్కులతో కొలేడన్ బేబిగా జన్మించిన తమ బిడ్డకు తమిళనాడులోని కంచి కామకోటి హాస్పటల్‌లో రూ.15లక్షలు ఖర్చుచేసినా ప్రయోజనం లేదు. కలెక్టర్‌కు రెండుసార్లు విన్నవిస్తే కడప రిమ్స్ కు రాశారు. అక్కడ కూడా సరైన మందులు ఇవ్వడం లేదు. ప్రైవేటుకు కొనుగోలు చేస్తే ప్రతినెలా 10వేలు ఖర్చవుతోంది. రెక్కాడితే గానీ డొక్కాడని తమను పెన్షన్, ఆర్థికసాయం అందించి ఆదుకోండి.
- ఏడాది క్రితం జరిగిన యాక్సిడెంట్‌లో కోమాలోకి వెళ్లిన తమ బిడ్డకు ఆర్థిక సాయం అందించాలని మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలం పల్లవోలుకు చెందిన మింగాల అశోక్ తండ్రి శ్రీనివాసులు విజ్ఞప్తిచేశారు. యాక్సిడెంట్ తర్వాత కోమాలోకి వెళ్లిన బిడ్డ వైద్యానికి రూ.18లక్షలు ఖర్చయినా ప్రయోజనం లేదు. ఇప్పటికీ వీల్ చైర్ కే పరిమితమయ్యాడు. లారీతో కుటుంబాన్ని పోషించే తాను కూడా పక్షవాతానికి గురయ్యాను. బతుకు బండి లాగడం భారంగా మారింది. ఆదుకోవాలని విన్నవించారు.
- వైసీపీ నేతల అండతో ఓ వ్యక్తి విశాఖలోని తమ స్థలాన్ని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని తెనాలి నియోజకవర్గం మోపర్రుకు చెందిన కృష్ణప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ మాధవధారలోని సర్వే నెం.13/3లో 1991లో నేను 342 గజాల స్థలాన్ని కొనుగోలు చేశాను. ఆ ప్రాంతానికి చెందిన సనపల సీతారాం అనే వ్యక్తి వైసీపీ నేతల అండతో సర్వే నెంబర్ లోని ఏడు ఎకరాలు తమదేనని అంటున్నాడు. తమతోపాటు మరో నలుగుర్ని కూడా స్థలంలోకి అడుగుపెట్టనీయడం లేదు, న్యాయం చేయాలని కృష్ణప్రసాద్ కోరారు.
- అంగన్ వాడీ భవన నిర్మాణాలకు సంబంధించి బిల్లులు చెల్లించి ఆదుకోవాలని గుంటూరుజిల్లా వట్టిచెరుకూరు మండలం గారపాడుకు చెందిన మేస్త్రి గుంజి వెంకటేశ్వర్లు వినతిపత్రం సమర్పించారు. 2018లో ముట్లూరులో 2, గారపాడులో ఒకటి అంగన్ వాడీ భవనాలు నిర్మించాం. ఇందుకోసం రూ.30 లక్షల వెచ్చిస్తే గత టీడీపీ ప్రభుత్వంలో రూ.11లక్షలు ఇచ్చారు. వైసీపీ వచ్చాక అయిదేళ్లు తిప్పించుకొని నాలుగు లక్షలు ఇచ్చారు. వైసీపీ రంగులు వేయడానికి మరో ఆరు లక్షలు ఖర్చుచేయించారు. చెప్పులరిగేలా కలెక్టర్ చుట్టూ తిరిగినా ఉపయోగం లేదు. అప్పులపాలైన తనకు బిల్లులు చెల్లించి ఆదుకోవాలని విన్నవించారు.
- కర్నాటకలో మెడిసిన్ చదువుతూ అదృశ్యమైన తమ బిడ్డ ఆచూకీ కనుగొనేందుకు సహకరించాలని చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం శెట్టి విన్నవించారు. కర్నాటక అర్తిబెల్లిలోని ఆక్స్ ఫర్డ్ మెడికల్ కాలేజిలో నా బిడ్డ సురేష్ బాబు ఎంబీబీఎస్ ఫైనలియర్ చదువుతూ 100 రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు తెలియలేదు. కర్నాటక పోలీసులతో మాట్లాడి తమ బిడ్డ ఆచూకీ కనుగొనేందుకు సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన బాధితుల వినతులను స్వీకరించిన మంత్రి లోకేష్ ధైర్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.



















# జగన్మోహన్ రెడ్డి పెద్ద గజదొంగ!

- వైసీపీ పార్టీ ఒక దొంగల పార్టీ
- బియ్యం అవినీతిలో నీతులు చెప్పే పేర్ని నాని అడ్డంగా బుక్కయ్యారు!
- రూ.90 లక్షల విలువైన బియ్యం మాయం చేసి పరార్
- నిన్న వచ్చి బియ్యం అవినీతి నిజమే... డబ్బులు చెల్లిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారు
- రాష్ట్రంలో 5 లక్షల టన్నులు బియ్యం మాయం చేసిన ఘనత వైసీపీకి దక్కింది
- తండ్రీకొడుకులు బందర్ యువతను గంజాయి మత్తులో నెట్టారు
- అన్ని స్కాములు బయటకు తీస్తాం... ఎవరిని వదిలేది లేదు
- నీతులు చెప్పే పేర్ని నాని... ఈ బియ్యం స్కామ్ పై మాట్లాడాలి
- దొంగ తనం చేసి దొంగ వెళ్లి డబ్బులు కడితే దొర అవుతాడా...?
- విలేఖర్ల సమావేశంలో రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మంగళగిరి, మహానాడు:** అధికారం ఉందికదా అని చెప్పి ఇష్టం వచ్చినట్టు వ్యవహరించి, ప్రజలను దోచుకుతిని నీతి కబుర్లు చెప్పే మాజీ మంత్రి పేర్ని నాని అవినీతిలో అడ్డంగా బుక్కయ్యారని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. బియ్యం కుంభకోణంలో అడ్డంగా బుక్కై పరారీలో ఉన్న మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం అంశంపై మంగళవారం రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అరాచకాన్ని వీక్షించదని... గతంలో చేసిన అన్ని స్కాములను బయటికి తీస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మీరు చేసిన మీ తప్పిదాలే మిమ్మల్ని నడిరోడ్డుపై బట్టలు ఊడదీసి కూర్చొబెట్టాయన్నారు.

ప్రతి దానికి వచ్చి నీతి కబురులు చెప్పేందుకు ముందుండే అయ్యా పేర్ని నాని... ఇవాళ పేదలకు చెందాల్సిన బియ్యాన్ని నువ్వు బొక్కింది వాస్తవమా కాదా? దాదాపు 3,708 బస్తాలు, 187 టన్నులు, దాదాపు రూ.90 లక్షల విలువైన బయ్యాన్ని లారీలకు లారీలు మీ సొంత గోడౌన్ నుంచి పోర్టు ద్వారా రేషన్ బియ్యం స్కామ్ చేశారు. ఇది కొంత భాగమే అని మేం అనుకుంటున్నాం. ఇంకా చాలా బయటికి వస్తాయి. ఈ రోజు నీతి కబుర్లు చెప్పే పేర్ని నాని కుటుంబం అంతా బందర్ నుంచి పారిపోయారు. అడ్రస్ లేకుండా పారిపోయి నిన్న వచ్చి లెటర్ ఇస్తారు. బియ్యం మాయం చేసింది నిజమే... కావాలంటే డబ్బులు ఇస్తామని అంటున్నారు.. . దొంగ తనం చేసి దొంగ వెళ్లి డబ్బులు కడితే దొర అవుతాడా...? పేర్ని నాని గారు... మీకు కూడా మీ సొంత గోడౌన్ నుంచి పేదలకు చెందాల్సిన బియ్యం కొట్టేసి డబ్బులు కడతా అంటే చట్టం ఊరుకోదు. మీ అవినీతి దాహానికి మీ ఆడవాళ్లను కూడా రోడ్డుపైకి తీసుకొచ్చారు కదయ్యా... సిగ్గు లేదు.

మీకు రాజకీయం చేయడమే వ్యాపారం. మీ గోడౌన్లను ఎక్కడి నుంచి తెచ్చి కట్టావ్. పేదలను బెదిరించి... వారి భూములు కబ్జా చేశావ్. పేదల స్థలాల నుంచి లక్షల ట్రక్కుల మట్టి ఎత్తుకొచ్చి కొన్ని లక్షలు ఖర్చు చేసి అవినీతి గోడౌన్ ను కట్టావ్. అవినీతిగా బియ్యం అమ్ముకొని పేదలను మోసం చేశావ్. అన్నింటికి ముందుకొచ్చి సమాధానం చెబుతావ్ కదా.. ఈ బియ్యం నొక్కేసిన అంశంపై ఎందుకు బయటికి వచ్చి సమాధానం చెప్పడం లేదు సార్. మీరు చేసిన రేషన్ బియ్యం స్కామ్ పై మొత్తం చట్టపరంగా ఎలా చర్యలు తీసుకోవాలో విచారణ జగుతుంది. గతంలో 40 వేల టన్నులు సీడబ్ల్యూసీ గోడౌన్ ఉంటే... అందులో ఒక్క బియ్యపు గింజ కూడా పెట్టనివ్వలేదు. దాదాపు ఈ ఐదేళ్లలో 300 మంది కూలీల పొట్ట కొట్టావ్.

ఆ చిలకలపూడి గోడౌన్ కు చెందిన పేద కార్మికులు మీ అవినీతి బట్టబయలు కావడంతో స్వీట్లు పంచుతున్నారు. ఐదేళ్లు వాళ్ల పొట్ట కొట్టావ్. అలాగే కరగ్రహారం గోడౌన్ లో కూలీలకు పనులు లేకుండా చేశావ్. మొత్తం మీ గోడౌన్ లోనే పెట్టుకొని వ్యవహారం నడిపించావు. అవినీతి కార్యకలాపాలకు నిలయంగా మీ గోడౌన్ ను పెట్టుకున్నావ్. ఈ రోజు నీ అవినీతి బయటపడింది. ఈ రోజు మీ కుటుంబం మొత్తం ఊరు వదిలి పారిపోయారు. నిన్న వచ్చి దొంగను మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్లి పరామర్శిస్తున్నారు.

వైసీపీ పార్టీ ఒక దొంగల పార్టీ... వాళ్ల నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఒక పెద్ద దొంగ. వాళ్లు చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. దాదాపు 5 లక్షల టన్నుల రేషన్ బియ్యం మాయం అయిందని కేంద్ర ప్రభుత్వమే చెబుతుంది. ఈ రోజు వచ్చి బుకాయించే కార్యక్రమాలు చేస్తే ఎవరు ఊరుకోరు. మీ మొత్తం స్కామ్ లు బయటికి వస్తున్నాయి. మీరు బస్సుల్లో చేసిన స్కామ్ లు, సివిల్ సప్లేయిస్ లో చేసిన స్కామ్ లు అన్ని బయటికి వస్తాయి. అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని ఫైళ్లు కూడా పేర్ని నానే చూసేవాడు. అందులో కూడా దోపిడీ చేశాడు. తనకు అనుకూలంగా ఉన్న జిల్లా అధికారిని నియమించుకొని స్కామ్ లు చేశారు. అన్ని బయటికి తీస్తాం.

మేం జవాబుదారితనంగా ఉన్నాం. గత వైసీపీ ప్రభుత్వ హయంలో మాపై అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేశారు. మేం నిజాయతీగా పనిచేస్తున్నాం. ప్రజలకు జవాబుదారితనంగా పరిపాలన చేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా పనిచేస్తున్నాం. పేదలకు ఇచ్చిన సూపర్ -6 పథకాలు అమలు చేస్తున్నాం. దొంగలు ఎక్కడ ఉన్నా వదిలే ప్రసక్తే లేదు. తరలించిన బియ్యం మొత్తం మాయం చేశారు. పేదలకు చెందాల్సిన బియ్యం దోచుకొని ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారు. ఎవరూ చూస్తూ ఊరుకోరు. అవినీతి కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ ఉంటుంది. మీ ఆస్తుల చిట్టా మొత్తం మా వద్ద ఉంది. వాటిపై కూడా విచారణ ఉంటుంది.

బందర్ లో మీరు, మీ కుమారుడు చేసిన గంజాయి అక్రమాలు అన్ని ఇన్ని కావు. అమాయక యువకుల్ని బలి తీసుకున్నారు. ద

ఎవరిని వదిలేది ప్రసక్తే లేదు. ఇప్పుడు దొంగలే వచ్చి మా పక్కన నిలబడే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి దొంగలను మా దరిదాపుల్లోకి కూడా రానివ్వమని మంత్రి కొల్లు రవీంద్ర ఘాటుగా స్పందించారు.

# గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా మరమ్మతు పనులు

- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**అమరావతి, మహానాడు:** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి నాటికి రహదారుల మరమ్మతు పనులను పూర్తి చేసి, గుంతల రహిత రహదారుల లక్ష్యాన్ని ఖచ్చితంగా చేరుకోవాల్సిందేనని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టు



బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ప్రభుత్వం అనుకున్న విధంగా గుంతల రహిత రహదారుల టార్గెట్ ను చేరుకోవడానికి కేవలం నెల రోజుల సమయమే ఉన్న నేపథ్యంలో మరమ్మతుల పనులను మరింత ముమ్మరం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిర్దిష్ట కాల పరిమితిని పెట్టుకుని, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని, ప్రణాళికబద్ధంగా పను లను పూర్తి చేసేవిధంగా ముందుకుసాగాలని అధికారులకు సూచించారు.

ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తోందని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్ల వారీగా క్షేత్రస్థాయి నుంచి అందుతున్న రోజు వారి ప్రగతి వివరాలపై ఆయా డివిజన్ల అధికారులతో మంత్రి మాట్లాడారు. కొత్త ఏడాదిలో ప్రజలకు మంచి రోడ్లు అందించాలనే ఆలోచనతో జనవరి తొలి వారం నాటికే పనులు పూర్తి చేయాలనే ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రజల నుంచి రోడ్లకు సంబంధించి ఏ విధమైన విమర్శలకు తావులేకుండా పనిచేయాలన్నారు.

వివిధ కారణాలతో వెనుకబడ్డ డివిజన్లకు సంబంధించి వ్యక్తిగతంగా మాట్లాడి, ఎప్పటిలోపు పనులు పూర్తి చేస్తారో టార్గెట్ ఫిక్స్ చేయాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఇప్పుడు వెనుకబడ్డ డివిజన్‌లు వచ్చే సమావేశం నాటికి పనుల్లో వేగం పుంజుకోవాలన్నారు. రాష్ట్రంలోని మొత్తం 45,378 కి.మీ మేర రాష్ట్ర, జిల్లా ప్రధాన రోడ్లు ఉండగా, అందులో 22,299 కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. మొత్తంగా రూ.861 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మతులకు సంబంధించి ఇప్పటి వరకు 4,157 కి.మీ మేర రోడ్లను గుంతల రహిత రహదారులుగా తీర్చిదిద్దినట్టు తెలిపారు.

ముఖ్యమంత్రితో పాటు తామంతా రోడ్ల ప్రగతిపై ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామన్నారు. అలాగే ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించడం ద్వారా రోడ్ల మరమ్మతులను తాను స్వయంగా పర్యవేక్షించినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మతుల పనుల విషయంలో సీరియస్‌గా ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు సైతం మరింత కష్టపడి పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతుల పనులు ప్రారంభించిన సమయంతో పోలిస్తే, వర్షాలు వంటి కారణాలతో నేడు కొన్ని డివిజన్ లలో పనులు ముందకొడిగా సాగుతున్నాయని, ఆయా డివిజన్లలో పనులు తిరిగి వేగం పుంజుకోవాలంటే యుద్ధ ప్రాతిపదికన పని చేయాలన్నారు.

అదే సమయంలో ఆయా పనులును సకాలంలో పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లపై కూడా ఒత్తిడి పెంచాలన్నారు. సకాలంలో పనులు పూర్తి చేసిన వారికి జాప్యం లేకుండా త్వరితగతిన బిల్లులు అందజేస్తామని మంత్రి తెలిపారు. గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా మిషన్ మోడ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం పనిచేస్తోందని, అదే సమయంలో రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎంత మాత్రం రాజీపడ వద్దని మంత్రి స్పష్టం చేశారు. రోజు వారీ రోడ్ల పనుల ప్రగతికి సంబంధించి ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ.. ఎక్కడైనా లోపాలుంటే ఆయా అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమన్వయం చేసుకోవాలని క్షేత్రస్థాయి అధికారులకు మంత్రి సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ అండ్ బి శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఈఎన్ సి నయిముల్లా, ఏపీ ఆర్డీసీ ఛీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


09

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 18, డిసెంబర్ 2024


# విజయసాయి రెడ్డిపై పోరాడుతున్నందుకు బదిలీ చేయించారు!

- నా భార్యను లోబర్చుకొని రూ.1500 కోట్ల భూములు కొల్లగొట్టారు
- ఆయనకు డిఎన్ఏ పరీక్షలు నిర్వహించి వాస్తవాలు నిగ్గుతేల్చండి
- మంత్రి నారా లోకేష్ కు కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ వినతి



**అమరావతి, మహానాడు:** ఎంపీ విజయసాయిరెడ్డి తన భార్యను లోబర్చుకొని విశాఖపట్నంలో రూ.1500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్ కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేష్ ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. నేను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ (ఐఐపి)లో అసిస్టెంట్ డైరక్టర్ గా పనిచేస్తున్నాను. ఎంపీ విజయసాయి రెడ్డి, అడ్వకేట్ సుభాష్ కలిసి తన భార్య కళింగిరి శాంతిని లోబర్చుకొని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలివరకు పెద్దఎత్తున భూములు కొల్లగొట్టారు.

2022-23 నడుమ నన్ను ఏమార్చి అమెరికా పంపిన ఎంపీ విజయసాయి నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారు. తాను స్థానికంగా లేని సమయంలో బిడ్డకు విజయసాయిరెడ్డే తండ్రి అని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి డీజీపీలను కలిసి విన్నవించాను. ఇప్పటి వరకు నాకు న్యాయం జరగలేదు. విజయసాయిరెడ్డికి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన కాలంలో రూ.20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించింది.

కుంచనపల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ. 3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయి. విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ.1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. విజయసాయి కుట్రతో కోల్ కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ చేయించాలని మదన్ మోహన్ విన్నవించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## పేర్ని జయసుధ గోదాంలో 3 వేల బస్తాలు కాదు...

# 4,840 బస్తాలు మాయం!

- రెండో గోడౌన్ పైనా అనుమానాలు
- తనిఖీలకు సహకరించడం లేదు
- జేఎస్ గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయంపై లోతుగా విచారణ
- తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం... సాక్ష్యాధారాలతో ప్రజాక్షేత్రంలో నిలబెడతాం
- పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్ చేస్తే పి.డి.యాక్ట్ కింద కేసులు
- తెనాలిలోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మంత్రి నాదెండ్ల మనోహర్



**తెనాలి, మహానాడు:** 'పేర్ని జయసుధ యజమానిగా ఉన్న జేఎస్ గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం ఘటనలో పోలీస్, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలు లోతుగా విచారణ జరుపుతున్నాయి. ప్రజలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి ఆధారాలను నాశనం చేయాలని చూస్తున్నారు. మాయమైన బియ్యానికి డబ్బు కడితే సరిపోతుందని అనుకుంటున్నారు. క్రిమినల్ కేసులు నమోదు చేశాం. తప్పు చేసిన వారికి శిక్ష తప్పద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఆ గోడౌన్ లో మూడు వేల బస్తాలు కాదు... 4,840 బస్తాలు మాయం అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వంలో బాధ్యత కలిగిన పదవిలో ఉండి... ప్రజలు అప్పగించిన బాధ్యత ఎంతో దారుణంగా నిర్వర్తించారో సాక్ష్యాధారాలతో ప్రజల ముందుపెడతామని అన్నారు.

కూటమి ప్రభుత్వంలో ఎవరి మీద కక్ష సాధింపు చర్యలు ఉండవని, తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని అన్నారు. అక్కడే ఉన్న రెండో గోదాముపైన అనుమానాలు ఉన్నాయని అన్నారు. మంగళవారం తెనాలిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "పౌరసరఫరాల శాఖ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రాష్ట్రంలోని 1300 రైస్ మిల్లులకు అందించి బియ్యంగా మారుస్తాం. ఆ బియ్యాన్ని రాష్ట్రంలోని 104 గోడౌన్లలో భద్రపరుస్తాం. ఇక్కడ నిల్వ చేసిన బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు, అంగన్వాడీ కేంద్రాలకు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కు సరఫరా చేస్తాం.

### సాఫ్ట్‌వేర్ అమలు చేస్తున్నామనగానే లేఖ

పౌరసరఫరాల శాఖలో సంస్కరణలు తీసుకురావాలని నవంబర్ 26న సివిల్ సప్లైస్ ఎండీ మనజీర్ "వేర్ హౌస్ మేనేజ్మెంట్ సిస్టమ్" అనే సాఫ్ట్ వేర్ తీసుకొచ్చారు. దీని ద్వారా ఏ గోడౌన్ లో ఎంత స్టాక్ ఉంది? ఏ గోడౌన్ లో ఎంత స్టాక్ భద్రపరచాలి? వచ్చే సీజన్ లో ఎంత వరకు ధాన్యం కొనుగోళ్లు చేయాలి? వంటి సమాచారం పొందుపరిచే విధంగా ఈ సాఫ్ట్ వేర్ రూపొందించారు. అదే రోజు గోడౌన్ యాజమానులకు, వాళ్ల మేనేజర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆన్ లైన్ లో ట్రైనింగ్ ఇచ్చారు. ఏ విధంగా తనిఖీలు చేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలో శిక్షణ ఇచ్చారు. నవంబర్ 27వ తేదీన తమ గోదాముల్లో స్టాక్స్ తగ్గిందని, మూడు వేల బ్యాగుల రేషన్ బియ్యం షార్టేజి కనబడుతుందని వేబ్రిడ్జ్ లో పొరపాటు వల్ల ఇలా జరిగిందని జె.ఎస్. గోడౌన్ వారు లేఖ రాశారు. గోడౌన్ లో మాయమైన బియ్యానికి ఎంత విలువైతే అంత డబ్బులు చెల్లిస్తామని లేఖలో పేర్కొన్నారు.

### ముగ్గురు సభ్యులతో కమిటీ వేశాం

ఆ లేఖ చూడగానే... అసలు జేఎస్ గోడౌన్స్ లో స్టాక్ ఎంతుంది..? అనే సమాచారాన్ని స్టాక్ రిజిస్టర్ బట్టి ప్రాథమిక సమాచారాన్ని జాయింట్ కలెక్టర్ నుంచి ఈ నెల నాలుగోతేదీన తెప్పించుకున్నాం. ప్రాథమిక సమాచారం బట్టి మూడు వేల బస్తాలు కాదు 3,708 బస్తాలు తగ్గాయని తెలిసింది. పదోతేదీన సివిల్ సప్లైస్ ఎండీ చట్టప్రకారం డబుల్ పెనాల్టీ వేయాలని, జేఎస్ గోడౌన్ ను బ్లాక్ లిస్టులో ఉంచాలని నిర్ణయించి, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాయమైన రేషన్ బియ్యంపై లోతైనా విచారణకు ఆర్డీవో, సివిల్ సప్లైస్ మేనేజర్, లీగల్ మెట్రాలజీ విభాగం నుంచి అసిస్టెంట్ కంట్రోలర్ తో కమిటీ వేశారు. జేఎస్ గోడౌన్ లో డిసెంబర్ 16వ తేదీన తనిఖీలు నిర్వహిస్తామని 13వ తేదీన నోటీసులు జారీ చేశాం. నోటీసులు జారీ చేసిన రోజే కోటి రూపాయల డీడీలను కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ జేఎస్ యాజమాన్యం అందించింది. 16వ తేదీన సిబ్బంది తనిఖీలకు వెళ్లినా సహకరించలేదు. కనీసం ఎవరూ రాకపోవడంతో పై అధికారుల అనుమతితో లాయర్ల సమక్షంలో పంచనామా చేశారు. పూర్తిస్థాయిలో విచారణ జరపడానికి అక్కడ ఉన్న స్టాక్ 4,093 బస్తాలు మండల లెవల్ స్టాకింగ్ పాయింట్లకు తరలించారు. దీన్ని మొత్తం వీడియో కెమెరా ద్వారా చిత్రీకరించాం.

### రిజిస్టర్ ట్యాంపర్ చేసే ప్రయత్నం

వేబ్రిడ్జలో టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల పొరపాటున స్టాక్ తగ్గింది అని జేఎస్ యాజమాన్యం చెబుతోంది. వీళ్లు మరిచిపోయారో... లేక విచారణలో బయటకు రాదో అనుకుంటున్నారో పక్కనే ఉన్న సత్య వేర్ హౌస్ టెక్నికల్ ప్రాబ్లమ్ ఉందనిగానీ, స్టాక్ తగ్గిందని చెప్పలేదు. స్టాక్ రిజిస్టర్, లారీ వేబ్రిడ్జ్ ను ట్యాంపర్ చేసి ఆధారాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయ్యింది. అందిన రిపోర్టు ప్రకారం 243 మెట్రిక్ టన్నులు అంటే 4,840 బస్తాలు తగ్గాయని నిర్ధారణ అయ్యింది. నిబంధనల ప్రకారం 2 కోట్ల 23 లక్షల 56 వేల రూపాయలు చెల్లించారు. చాలా మంది సంబంధిత గోదాము యజమాని కుటుంబంపై ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. చట్టం ముందు అందరూ సమానమే. ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవు. తప్పు చేస్తే ఎవరూ తప్పించుకోలేదు. రూల్ ఆఫ్‌లా ఇంప్లిమెంట్ కావాల్సిందే.

జేఎస్ గోడౌన్ 2021లో పౌర సరఫరాల శాఖకు అప్పగించారు. అక్కడ సుమారు అయిదు వేల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని భద్రపరుస్తాం. అటువంటి గోడౌన్ లో 243 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దారి మళ్లించారు. లెక్కలతో సంబంధం లేకుండా ప్రజల సొమ్ము స్వలాభం కోసం దారి మళ్లించారు. కూటమి ప్రభుత్వం తరపున ప్రజలకు హామీ ఇస్తున్నాం. వందకు వంద శాతం న్యాయం చేస్తాం. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. ప్రభుత్వ ఆస్తులు కాపాడుకునేలా మార్పు తీసుకొస్తామ"న్నారు.

10
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 18, డిసెంబర్ 2024

# వైసీపీ పాలనలో సాగునీటి రంగం అథోగతి పాలు

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి రంగం పూర్తిగా అథోగతి పాలైందని, కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి బలోపేతం చేస్తున్నామన్నారు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముద్లమూరు మండలం పోలీస్ గ్రౌండ్ లో మంగళవారం జరిగిన మొదేపల్లి డిస్టిబుషన్ కమిటీ చైర్మన్ గా కంచుమాటి శ్రీనివాసరావు , వైస్ చైర్మన్‌గా వట్టికిండ కోటేశ్వరరావు ఎన్నికల్లో పాల్గొని, మాట్లాడారు. జగన్ జమానాలో సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేశారని, కాల్వల్లో పేరుకుపోయిన పిచ్చిమొక్కల తొలగింపునకు, తట్టెడు మట్టి తీసేందుకు కూడా పైసా ఇవ్వలేదన్నారు. ప్రాజెక్టుల్లో గేట్ల నిర్వహణకు అవసరమైన



గ్రీజు కొనుగోలుకూ డబ్బులు ఇవ్వలేని దిక్కుమాలిన పాలనను జగన్ చూపించారని విమర్శించారు. మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింది మంజూరైన చెక్కులను సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులుడు కన్నా లక్ష్మి నారాయణ పంపిణీ చేశారు.



తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పాలకవర్గంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి.

# పవన్ కల్యాణ్‌పై కేసు పునర్విచారణకు వ్యాజ్యం!

- పిటిషనర్ల తరుపున వాదించనున్న జడ శ్రవణ్ కుమార్

**విజయవాడ, మహానాడు:** పవన్ కల్యాణ్‌పై కేసు పునర్విచారణకు ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ హైకోర్టులో మహిళా వాలంటీర్ల తరఫున వ్యాజ్యం దాఖలు చేశారు. వాలంటీర్లపై గత ప్రభుత్వంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇప్పటి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొణిదెల పవన్ కల్యాణ్‌పై



ఇప్పటి కూటమి ప్రభుత్వం కేసు ఉపసంహరించుకుంది. దీనిపై హైకోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ ను ఇద్దరు మహిళా వాలంటర్లు దాఖలు చేశారు. గత ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు కనపడకుండా పోవడానికి వారిని వ్యభిచార కూపంలోకి దించడానికి వాలంటీర్లు కారణమన్న ఆరోపణపై పవన్ కల్యాణ్‌పై కేసు నమోదు అయింది.

అప్పటి ప్రభుత్వం పవన్ కల్యాణ్‌పై కేసు నమోదుకు జీవో కూడా జారీ చేసింది. అప్పట్లో గుంటూరు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రధాన కోర్టులో కేసు దాఖలు చేశారు. కేసు దాఖలు దరిమిలా పవన్ కల్యాణ్‌కు సమన్లు కూడా గుంటూరులోని నాలుగో అదనపు జిల్లా కోర్టు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఏ కారణం చూపకుండా పవన్ కల్యాణ్‌పై కేసును ప్రభుత్వం ఉపసంహరించుకుంది. విజయవాడలోని ప్రజా ప్రతినిధుల కోర్టు మాత్రమే చేయితగిన పనిని గుంటూరు నాలుగో అదనపు జిల్లా కోర్టు కేసు ఉపసంహరించడం చట్ట విరుద్ధమని పిటిషనర్లు అంటున్నారు.

గుంటూరు జిల్లా కోర్టు పరిధి దాటి పవన్ కల్యాణ్‌పై కేసు ఉపసంహరణకు అనుమతి ఇచ్చిందని వారు వ్యాఖ్యనించారు. 30 వేల మంది వాలంటీర్లను అవమానపరిచిన పవన్ కల్యాణ్‌పై కేసు ఉపసంహరించుకోవడం ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి అద్దం పడుతుందని పిటిషనర్లు అన్నారు. పిటిషనర్ల తరపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించనున్నారు. అధికారం అడ్డం పెట్టుకుని కేసులు ఉపసంహరించుకోవడం సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కు వ్యతిరేకమన్న పిటిషనర్లు అంటున్నారు. ఈ కేసు నేడు విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# 53 బార్లకు ప్రభుత్వం రీ నోటిఫికేషన్

- 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ

**అమరావతి, మహానాడు:** ఏపీలో 53 బార్లకు ప్రభుత్వం రీ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో 53 బార్ల వేలం కోసం ఏపీ ఎక్సైజ్ శాఖ రీ నోటిఫికేషన్ విడుదల చేసింది. మంగళవారం నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించేందుకు గడువుగా నిర్ణయించారు. ఈ నెల 23న దరఖాస్తులను పరిశీలిస్తారు. ఈ నెల 24న ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ వేలం నిర్వహిస్తారు. ఎంపికైన వారికి అధికారులు లైసెన్సులు జారీ చేయనున్నారు.

# జనసంద్రంగా మారిన సీఎం ప్రజావాణి

- ఇందిరమ్మ ఇళ్ల కోసం వెల్లువలా దరఖాస్తులు
- ఓపికతో దరఖాస్తులు స్వీకరించిన ఇన్‌ఛార్జి చిన్నారెడ్డి

**హైదరాబాద్, మహానాడు:** మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం జరిగిన సీఎం ప్రజావాణి కార్యక్రమం జనసంద్రంగా మారింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం వెల్లువలా దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను ప్రజావాణి ఇన్‌ఛార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ఎంతో ఓపికతో స్వీకరించారు. వివిధ అంశాలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులు తీసుకుని వాటిపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అయ్యే విధంగా చిన్నారెడ్డి చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల కోసం పెద్ద ఎత్తున వ్యాన్లు ఆటోలలో ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం ఆన్లైన్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విధివిధానాలు రూపొందించినప్పటికీ ఆ విషయం తెలియని



ప్రజలు ప్రజావాణికి తరలి వచ్చారు. చిన్నారెడ్డి సూచన మేరకు సిబ్బంది ప్రజల నుంచి దరఖాస్తులు సేకరించి హౌసింగ్ శాఖ అధికారులకు ప్రత్యేకంగా అందజేశారు.

ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో 465 దరఖాస్తులు అందాయి. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబంధించి 130 దరఖాస్తులు, మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 87, విద్యుత్ శాఖకు 68, రెవెన్యూ శాఖకు 60, హోం శాఖకు 20, ప్రవాసి ప్రజావాణికి ఒకటి, ఇతర శాఖలకు సంబంధించిన 99 దరఖాస్తులు అందాయి.




## మార్చిలోపు అన్ని పంచాయతీలకు

# బ్రాడ్ బ్యాండ్ సర్వీసులు

- భారత్ నెట్-2 ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం
- డిజిటల్ భారత్ నిధి అధికారులకు తెలిపిన ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ దినేష్ కుమార్

**విజయవాడ, మహానాడు:** మార్చి నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సేవల సదుపాయం కల్పిస్తామని భారత్ డిజిటల్ నిధి అధికారులకు ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ కె. దినేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో డిజిటల్ భారత్ నిధి నిధులతో చేపడుతున్న భారత్‌నెట్-2 ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి మంగళవారం విజయవాడలోని బీఎస్ ఎన్ ఎల్ ప్రధాన కార్యాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఫైబర్ నెట్ ఎండీ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారత్ నెట్ ప్రాజెక్టు పనుల ప్రగతి గురించి వివరించారు. 2025 మార్చి నెలాఖరులోపు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ సర్వీసుల సదుపాయం కల్పించాలనేది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఈ మేరకు పనులు వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు.

భారత్ నెట్ పథకంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని 15వేల మందికి ఫైబర్ నెట్ ద్వారా బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ కల్పించామన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరులోపు మరో 11,254 పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ కల్పిస్తామని తెలిపారు. భారత్‌నెట్-2 పథకం కింద అన్ని పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. డిజిటల్ పంచాయతీల దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు.

### భారత్ నెట్ అమలు భేష్

ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ ప్రాజెక్టు పనులు అమలు తీరుపై కేంద్ర ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేసింది. డిజిటల్ భారత్ నిధి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ వర్ష్నే మాట్లాడుతూ ఏపీలో భారత్‌నెట్-2 ప్రాజెక్టు పనులు బాగా జరుగుతున్నాయన్నారు. నిర్దిష్ట లక్ష్యామేరకు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని, దానికి అవసరమైన సహకారం తాము అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో డిజిటల్ భారత్ నిధి డైరెక్టర్ హరికృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై నమ్మకానికి

# నిదర్శనం సాగునీటి సంఘాల ఎన్నికల విజయం

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** సాగునీటి వినియోగ దారుల సంఘాల ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో, మరీ ముఖ్యంగా రైతుల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సాగునీటి సంఘాలు కూటమి ఖాతాలోకే వచ్చాయని, ఇదే ఏకగ్రీవ స్ఫూర్తితో భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లో ముందుకు వెళ్లా లని నాయకులు, శ్రేణులకు ఆయన సూచించారు. వినుకొండ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికైన ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లను మంగళవారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అభినందించారు.



ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం డీసీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును మర్యాదపూర్వకంగా కలిశారు. వారందరిని జీవీ ఆంజనేయులు అభినందించి సత్కరించారు.

రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ మీసాల మురళీయాదవ్, డీఎల్‌డీఏ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ముంద్రు సుబ్బారావు, వంకాయలపాటి పేరయ్య, కాకాని వీరాంజనేయులు, నక్కా వీరారెడ్డి, పెమ్మసాని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించేందుకు ఎంపిక చేసిన నమూనా చీరలను తన చాంబర్‌లో పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హాజరైన మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు.



పెనుకొండ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితని కలసి నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘం అధ్యక్షులు, మరియు ఉపాధ్యక్షులు పలువురు కూటమి నాయకులు



ఇటీవల కురిసిన తుఫాన్ల కారణంగా గిద్దలూరు నియోజకవర్గంలో రైతులకు జరిగిన పంట నష్టంపై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వ్యవసాయ అధికారులతో సమావేశం అయ్యారు.



జగ్గయ్యపేట పట్టణంలో' పెన్షన్ భవనం నందు జాతీయ పెన్షనర్స్ డే దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పెన్షనర్స్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పెన్షనర్స్ డే" కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు & ఏపీ పీఏసీ సభ్యులు & టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



శీతాకాల విడిదికి రాష్ట్రానికి విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ వద్ద ఘన స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.రాష్ట్రపతికి స్వాగతం పలికిన మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తదితరులు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 18, డిసెంబర్ 2024

## మంచి మనసున్న మారాజు డాక్టర్ పి.వి.జి.

- పూసపాటి అశోక్ గజపతి రాజు

**గుంటూరు, మహానాడు:** డాక్టర్ పి.వి.జి. రాజు మంచి మనసున్న మహారాజు అని, దాతృత్వానికి నిలువుటద్దమని, అలాంటి కుటుంబంలో జన్మించే అవకాశం కలగడం భగవంతుడు అందించిన వరం అని పూర్వ కేంద్ర మంత్రి పి. అశోక్ గజపతి రాజు పేర్కొన్నారు. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో డాక్టర్ పి వి జి రాజు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ కేంద్ర మంత్రి పూసపాటి అశోక గజపతిరాజు మాట్లాడుతూ ఎదిగే కొద్ది అహం పెంచుకోవద్దని, సమయ పాలన పాటించమని చెబుతూ సాధారణ వ్యక్తులుగా క్రమశిక్షణతో పెరగాలని తన తండ్రి చెప్పిన మాటలను గౌరవిస్తూ జీవిస్తునానన్నారు. ప్రాథమిక విద్య మాతృ భాషలో ఉండాలని, పర భాష వ్యామోహంలో పడరాదని, ప్రపంచ దేశాలన్నీ ప్రాథమిక విద్యను మాతృభాషలోనే కొనసాగిస్తున్నాయని గుర్తు చేశారు.



గత ప్రభుత్వం ప్రాథమిక విద్యలో మాతృభాషను తొలగించడం వలన 10 లక్షల మంది బాలబాలికలు విద్యకు దూరమయ్యారని, వేలాది పాఠశాలలు మూత పడ్డాయన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర రాజధానిని తాకట్టు పెట్టిందని, ప్రపంచంలో మరి ఏ దేశమూ ఇలాంటి దుర్మార్గమైన పని చేపట్టలేదన్నారు. ఓట్లను అమ్మకానికి పెట్టరాదని, మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని, తద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఒట్టి మాటలకే పరిమితమైన రాజకీయ వ్యవస్థను నిర్మూలించాలన్నారు. ప్రజల్లో అసహనం ఉండరాదని, దేవుడిచ్చిన ఆలోచన శక్తిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అవనిగడ్డ శాసన సభ్యుడు ఆంధ్ర భాషోద్యమ నేత డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి దాతృత్వం గల మహోన్నతమైన వ్యక్తి అని, వారి నేతృత్వంలో డాక్టర్ పి.వి. జి. రాజు శత జయంతి వేడుకలు జరుపుకోవటం అభినందనీయమన్నారు. పూసపాటి వంశీయులు మర్యాదకి మారు పేరు అని కొనియాడారు. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ప్రసంగిస్తూ ఉత్తర కోస్తా జిల్లాలలో విజయనగర రాజుల నుండి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని మేలు పొందని వారు లేరన్నారు. డాక్టర్ పి.వి.జి.రాజు తన కోటలను, ప్యాలెస్ లను విద్యాసంస్థలకు అందించారని, దాదాపు 17 వేల ఎకరాలు సింహాచలం దేవస్థానానికి బహూకరించారన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ నేడున్న రాజకీయ నేతలు పి.వి.జి. రాజును ఆదర్శంగా తీసుకుని నిరాడంబరంతో, నిజాయితీతో పనిచేయాలన్నారు. పి.వి.జి రాజు స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితాన్ని అనుభవించారని, జయప్రకాష్ నారాయణ, మధులిమాయే లాంటి సోషలిస్ట్ నేతలతో కలిసి పనిచేశారన్నారు. డాక్టర్ పొదిల ప్రసాద్ ప్రసంగిస్తూ సంపాదించిన మొత్తంలో కొంతమేరకు తిరిగి సమాజానికి చెల్లించాలని కోరారు. జింఖానా ఆధ్వర్యంలో 100 కోట్ల రూపాయల విరాళంతో మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నామని, డాక్టర్ పొదిల ప్రసాద్ సూపర్ స్పెషాలిటీ బ్లాక్ పైన మరో రెండు అంతస్తులు నిర్మించి పేద రోగులకు తోడ్పడుతున్నామన్నారు.

ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ ప్రసంగిస్తూ డాక్టర్ పి.వి.జి. రాజు 250 ఎకరాల విస్తీర్ణంలో గల తన ప్యాలెస్ ను కోరుకొండ సైనిక్ స్కూల్ కి విరాళంగా ఇచ్చి భారతదేశంలో మొదటి సైనిక్ స్కూల్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ పి.వి.జి రాజు తన చివరి జీవితాన్ని సింహాచలం దేవాలయ సమీపంలో నిరాడంబరంగా ఆధ్యాత్మిక సేవలో గడిపారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.వి.జి రాజు విద్యా పురస్కారాలను శారదానికేతన్ వ్యవస్థాపకుడు ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీ బాయమ్మ దంపతుల వారసురాలు వి.హేమ, పాటిబండ్ల సీతా రామయ్య హైస్కూల్ వ్యవస్థాపకుడు పాటి బండ్ల సీతారామయ్య మనువడు పాటిబండ్ల విష్ణువర్ధన్ కు, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ (హీల్) వ్యవస్థాపకుడు డాక్టర్ కోనేరు సత్యప్రసాద్ లకు పూర్వ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు చేతులు మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పెనుమెత్స నాగరాజు సహకారంతో ప్రచురించిన పూసపాటి రాజుల పూర్వోత్తరం చారిత్రిక గ్రంథాన్ని పి. అశోక్ గజపతిరాజు ఆవిష్కరించారు.

తొలుత పి .వి .జి .రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి అతిథులందరూ ఘనంగా నివాళులు అర్పించారు. సభ ప్రారంభంలో ఆర్. రాజేష్, పి.వి.రమణల బృందం నేతృత్వంలో నిర్వహించిన అభ్యుదయ గేయలాపన సభికులలో ఆలోచనను రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో మానవత నేతలు పావులూరి రమేష్, టి. ధనుంజయ రెడ్డి, రెడ్ క్రాస్ డిస్ట్రిక్ ఫీల్డ్ ఆఫీసర్ షేక్ జానీ రసూల్, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు కె .ఎస్. లక్ష్మణరావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఇండియన్ టొబాకో అసోసియేషన్ కార్యదర్శి యార్లగడ్డ చౌదరి తదితరులు ప్రసంగించారు.

### మోదీ, చంద్రబాబు, పవన్‌తోనే

## పంచాయతీలకు దశ తిరిగింది

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య
- సీఎంను కలిసిన 'ముప్పాళ్ళ' నేతలు



**వెలగపూడి, మహానాడు:** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చాక మళ్లీ పంచాయతీలకు నిధులు రావడం... అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను తంగిరాల సౌమ్య, చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. కోటి రూపాయల అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రక టించింది. రాష్ట్రం నుంచి వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన నాలుగు గ్రామ పంచాయితీలను ఎంపిక చేయగా అందులో ముప్పాళ్ల ఒకటి.

జాతీయ స్థాయిలో ముప్పాళ్ల గ్రామాన్ని సామాజిక న్యాయం, సోషల్ సెక్యూరిటీ పంచాయతీ విభాగంలో అవార్డుకు ఎంపిక చేసి ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేశారు. ?

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాన్ని ముప్పాళ్ల గ్రామ సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ అందుకున్న విషయాన్ని ముఖ్యమంత్రికి తెలియపరిచి పురస్కారాన్ని సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు సౌమ్య, నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ

- తక్షణమే చేప పిల్లల పంపిణీకి చర్యలు
- మత్స్యకారుల ఇంధన రాయితీకి నిధులు
- తీర ప్రాంత అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయండి
- పశుసంవర్ధక శాఖలో ఖాళీల భర్తీకి చర్యలు
- పశువుల ఆసుపత్రులకు భవన నిర్మాణాలు, మరమ్మతులకు ప్రతిపాదనలు
- జనవరిలో మత్స్యకార భరోసా, పశువులు, గొర్రెలకు టీకాలు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, మహానాడు:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీయే ప్రభుత్వం ఆక్వా జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ అందిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. చేప పిల్లల పంపిణీకి తక్షణమే చర్యలు చేపట్టాలని, జనవరి నెలాఖరు లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని ప్రజా ప్రతినిధులు చేప పిల్లల పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. మత్స్యకారులకు ఇంధన రాయితీలో ఇబ్బందులు తలెత్తడంతో తక్షణమే రూ.6.67 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇకనుంచి ప్రతి ఏటా మత్స్యకారుల బోట్లకు ఇంధన రాయితీకి అవసరమైన నిధులు ముందుగానే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు మరింత మేలు చేకూర్చే విధంగా ఇంధనం ధర లీటరుకు సుమారు రూ.10 ఆదా చేసేందుకు మెరైన్ ఇంధనం అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు.

ప్రభుత్వ పరిధిలో ఉన్న 54 ఫిష్ సీడ్ పాండ్స్ అభివృద్ధి చేయనున్నట్టు మంత్రి వెల్లడించారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నిలిచిపోయిన మత్స్య సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. తీర ప్రాంతాల్లో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కేరళా తరహాలో కేరళ ప్రభుత్వ సహకారంతో కృత్రిమ రీఫ్‌లను ఏర్పాటు చేసి తీర ప్రాంతాల్లో మత్స్య సంపద వృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తీర ప్రాంతంలో హార్బర్లు, జెట్టిలు, ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుకు కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

### పశు సంవర్ధక శాఖలో ఖాళీ పోస్టుల భర్తీ

పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పశువుల ఆసుపత్రుల భవన నిర్మాణాలు, మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీ అభివృద్ధి చేసి మేలైన జాతులు, వ్యాధి నిరోధక శక్తి కలిగిన జాతులను వృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. జనవరి నెలలో రాష్ట్రంలో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలకు అన్నింటికీ టీకాలు, డీ వార్మింగ్ మందులు అందించాలని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం అయిన గోకులం పశువుల షెడ్ల నిర్మాణాలు, గడ్డి జాడు పెంపకం మరింత ఎక్కువ మంది లబ్ధిదారులకు అందించేందుకు నివేదిక సిద్ధం చేయాలని, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కార్యక్రమంలో బ్యాంకర్లు మరింత సహకారం అందించే విధంగా బ్యాంకర్లతో చర్చిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### పశు కిసాన్ క్రెడిట్ కార్డులు

పశు పోషకులు, కోళ్ల పెంపకం దారులకు రెండు లక్షల వరకు హామీ లేని రుణం అందించి 3% వడ్డీ రాయితీ కల్పిస్తున్నామని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. సమీక్షా సమావేశంలో పశుసంవర్ధక, మత్స్య శాఖల ముఖ్య కార్యదర్శి ఎం.ఎం. నాయక్, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు, మత్స్య శాఖ కమీషనర్ డోలా శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక రంగానికి మహర్ధశ

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, మహానాడు:** కూటమి ప్రభుత్వంలో పరిశ్రమ హోదాతో పర్యాటక రంగానికి మహర్ధశ వచ్చిందని, సమగ్ర పర్యాటక విధానంతో రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ను పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం విజయవాడ ఎంజీ రోడ్డులోని హోటల్ వివంతలో సీఐఐ, ఏపీ ఛాంబర్స్ మద్దతుతో స్నేహ పూర్వక వాతావరణంలో జరిగిన పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో మంత్రి కందుల దుర్గేష్ నూతన పర్యాటక పాలసీ 2024-29 ఆవిష్కరించారు.

పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు దాదాపు 200కు పైగా పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా టూరిజం సెక్రటరీ వి.వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కాట కొత్త పర్యాటక పాలసీ విధివిధానాలు, పర్యాటక అభివృద్ధికి రాష్ట్రంలో ఉన్న అవకా శాలు, ఇచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను కూలంకషంగా వివరించారు.

రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఎలాంటి భయాందోళనలు అక్కర్లేదని, పెట్టుబడిదారులు నిర్భయంగా పెట్టుబడి పెట్టొచ్చని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లకు ధైర్యమిచ్చారు. గతంలో రాజకీయ చిత్తశుద్ధి లేక పర్యాటక రంగం కుంటుపడిందని, ప్రస్తుతం ఇన్వెస్టర్లకు ప్రభుత్వ సహకారం మెండుగా ఉంటుందని, సరైన వాతావరణం కల్పిస్తుందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని భరోసానిచ్చారు.

అనంతరం మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం సెక్రటరీ వి.వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కాట, ఈడీ పద్మావతిలు ఒక్కొక్క ఇన్వెస్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడి వారి ప్రతిపాదనలు స్వీకరించారు. రాష్ట్రంలో ఏయే ప్రదేశాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆసక్తి ఉందో అడిగి తెలుసుకొని సాధ్యాసాధ్యాలను వివరించారు. స్పష్టమైన, సహేతుకమైన ప్రతిపాదనలతో రమ్మని పెట్టుబడిదారులకు సూచించారు.

ఏ విధమైన సమాచారం కావాలన్నా తనతో సహా ఛైర్మన్, ఉన్నతాధికారులు అందరూ అందుబాటులో ఉంటారని మంత్రి తెలిపారు.

సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల దిశానిర్దేశంలో పర్యాటక రంగంలో రూ.25,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలన్న ధ్యేయంతో ముందుకు సాగుతున్నామన్నారు. పర్యాటకాన్ని, పర్యావరణాన్ని సమ్మిళితం చేసి యువతకు ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. టూరిజం సర్క్యూట్ లు, యాంకర్ హబ్ లు, థీమాటిక్ అప్రోచ్ ఏర్పాటు, అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన, విభిన్న అనుభవం అందించి సందర్శనకు వచ్చిన పర్యాటకుడు మూడు నాలుగు రోజులు అక్కడే గడిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

రాష్ట్రంలోని హోటల్లలో గదుల సంఖ్యను 50వేలకు పెంచేలా కృషి చేస్తామన్నారు. ఒకే తరహా పర్యాటకాభివృద్ధి కాకుండా టెంపుల్, ఎకో, వెల్ నెస్, విలేజ్, అగ్రి, అడ్వెంచర్ టూరిజంలు నెలకొల్పుతామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గడచిన ఐదేళ్లలో కుంటుపడిన పర్యాటక రంగానికి కొత్త శోభ తెస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు.

ఇప్పటికే సాస్కి -2024-25 (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) ద్వారా అఖండ గోదావరి, గండికోట అభివృద్ధి కోసం నిధులు మంజూరయ్యాయని గుర్తుచేశారు. పర్యాటక రంగంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ అమలు చేసి దేశంలోనే ఏపీని నెంబర్ 1గా తీర్చిదిద్దుతామన్నారు. ప్రభుత్వం వద్ద ఆర్థిక సంపద లేనప్పటికీ అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఉందని తెలుపుతూ తాము ఇచ్చిన చిన్న పిలుపుతో భారీ సంఖ్యలో వచ్చిన పెట్టుబడిదారులకు మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### సుస్థిరమైన పర్యాటకాభివృద్ధి దిశగా అడుగులు: ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ

ఏపీటీడీసీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పర్యాటకాభివృద్ధి చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. సుస్థిరమైన పర్యాటకాభివృద్ధికి బాటలు వేస్తామన్నారు.

### నూతన టూరిజం పాలసీ కీలకమైనది: టూరిజం సెక్రటరీ వి.వినయ్ చంద్

నూతన టూరిజం పాలసీ పర్యాటకాభివృద్ధికి కీలకమైనది తద్వారా పర్యాటకాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని టూరిజం సెక్రటరీ వి. వినయ్ చంద్ స్పష్టం చేశారు.స్థానిక జన సమూహాలను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో పాలసీ రూపొందించామన్నారు. రాష్ట్రంలోని జ్యోతిర్లింగాలు, శక్తి పీఠాలు, శైవ క్షేత్రాలు కలిసేలా 10 సర్క్యూట్‌లు, 25 థిమాటిక్ అప్రోచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

సీ ప్లేన్‌తో పాటు కోస్టల్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా వైజాగ్, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో 5 బీచ్ సర్క్యూట్ ల ఏర్పాటు చేయనున్నామన్నారు. రివర్ టూరిజం, క్రూయిజ్ టూరిజం సర్క్యూట్ లు అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇప్పటివరకు రుషికొండ బీచ్‌కు మాత్రమే బ్లూఫాగ్ సర్టిఫికెట్ ఉందని, మరిన్ని బీచ్ లను అభివృద్ధి చేసి బ్లూఫాగ్ సర్టిఫికేషన్ కోసం ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

### పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పన: టూరిజం ఎండీ ఆమ్రపాలి

పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పనకు బాటలు వేస్తామని టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట తెలిపారు. కొత్త పాలసీతో జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తామన్నారు. సుస్థిరమైన అభివృద్ధి, బాధ్యాతాయుత పర్యాటకం ద్వారా అభివృద్ధి సాధించాలన్నది పాలసీ ఉద్దేశమన్నారు. 4.6 శాతం ఉన్న జీవీఏను 28 శాతానికి పెంచడం, పర్యాటక రంగంలో 12 శాతం ఉపాధిని 15 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పాలసీ తయారుచేశామని వెల్లడించారు.

భారతదేశానికి విదేశీ పర్యాటకులు అత్యధికంగా వచ్చే టాప్ 10 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ను ఒకటిగా తయారు చేయాలన్న ఆలోచనతో ముందుకు వెళ్తున్నామన్నారు. పర్యాటక రంగంలో ఒక పర్యాటకుడు పెట్టే ఖర్చును 1,700 నుండి 25,000 ఖర్చు చేసే విధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. విశాఖపట్నం, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్ లుగా ఏర్పాటు చేయనున్నామన్నారు. అమరావతి - నాగార్జున కొండ, విశాఖపట్నం- తొట్లకొండ ప్రాంతాల్లో బుద్దిస్ట్ సర్క్యూట్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని వివరించారు.



టూరిజం పాలసీ విధివిధానాలు బాగున్నాయని ఏపీ ఛాంబర్ ప్రెసిడెంట్ పి. భాస్కరరావు పేర్కొన్నారు.

కొత్త టూరిజం పాలసీ పర్యాటక రంగంలో అద్భుతాలు సృష్టిస్తుందని నమ్ముతున్నామని సిఐఐ ప్రెసిడెంట్ డి. రామకృష్ణ అన్నారు. ఎంతో అధ్యయనం చేసి, మరెన్నో సమీక్ష సమావేశాల తర్వాత పర్యాటక పాలసీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూపొందించారని హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర స్వామి తెలిపారు.

ఏపీలో 50వేల రూమ్స్ ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలు, సలహాలు, సూచనల కోసం md@aptdc.in, edop@aptdc.in, ppp@aptdc.in, sathya27@gmail.comను సంప్రదించాలని వక్తలు తెలిపారు.

సమావేశంలో ఏపీ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరస్వామి, టూరిజం ఈడీ పద్మావతి, తాజ్, మహీంద్ర, స్టెర్లింగ్, ఇమాజికా, ప్రమాణ్,వెవెంచర్, ఎస్ఆర్ఎస్, వేద్య, ఏపీఆర్, వి ఇన్ఫోటెక్ గ్రూప్, ఐఆర్ సీటీసీ,ఐఆర్ టీఎస్, నోవాటెల్, రిపిల్, డ్రీమ్ వ్యాలీ, రహేజా, లైలా గ్రూప్ తదితర సంస్థల పెట్టుబడుదారులు, ఔత్సాహికులు, అధికారులు పాల్గొన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144